ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

విజయవాడ | సంపుటి:13 | సంచిక:196 | మంగళవారం | డిసెంబర్ 10, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana



విశాఖ పోర్టులో 480 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్

# ప్రేమ రెండక్షరాల పదమా..?



-రెండు శరీరాల మధ్య వ్యామోహమా .. కామమా..
-సహజీవనం కూడా ప్రేమంటారా..
-ఓ వితంతువు...ఓ వివాహితుడితో ఉంటే ప్రేమేనా..
-ఓ పై అధికారి తన చిరు ఉద్యోగితో ఉంటే ప్రేమేనా..
-ఓ చీఫ్ చిల్లర పనులు చేస్తున్నా ప్రేమేనా..
-అరవై ఏళ్ల వృద్ధుడు కూడా ప్రేమలో ఉండొచ్చా..
-సిద్ధాంతాలు చెప్పేవారు సిగ్గు మాలిన పనులు చేస్తే ప్రేమేనా..
-పైసలతో పేద వారిని ఉచ్చులో దింపితే ప్రేమేనా..
-పెళ్లి పిల్లలు ఉన్నా...బజారు కెక్కితే ప్రేమేనా..
-ఇదేనా లైలా మజ్ను చేసింది..
-ప్రేమ ముసుగులో పాడుపనులు చేసినా ప్రేమేనా..
-ప్రేమిస్తే సరే లేదంటే ఆసిడ్, హత్యలు చేయడం ..
-ప్రేమించలేదని పురుగుమందు బాటిళ్ల తో బ్లాక్ మెయిల్ చేస్తుంటే..
-నా బిడ్డ దత్తత తీసుకుంటానంటూ నెత్తిన చేతులు బెడుతుంటే..
-సిగ్గుమాలిన పనులు చేస్తూ సంచిలో డబ్బులు ఉన్నాయంటూ..
-కారెక్కితే ఓకే లేకపోతే కారుకూతలు కూస్తే..
-ప్రేమించకుంటే చేతపూడి చేస్తారని బెదిరింపులు..
ఏదిరా ప్రేమ..ఎవరిదిరా ప్రేమ..
-ఏది వ్యామోహం... ఎందుకురా ఈ తీరని శోఖం..
వారేమీ చేశారూరా పాపం..
-ప్రేమ ముసుగులో పాడుపనులకుపుల్ స్టాప్ పడదా..?

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

కామాతురాణాం నభయం నలజ్జ అన్నారు పెద్దలు...కామంతో కళ్లు మూసుకుపోయిన వాడికి సిగ్గు లజ్జ ఉండదన్నది అర్థం..ఇలాంటి పనులు చేసే వాళ్ళు ప్రేమ అనే ముసుగులో చేస్తున్న అరాచ కాలకు ఎన్నో కుటుంబాలు బలైపోతున్నాయి. లైలా మజ్ను లను ఇప్పటికి గొప్ప ప్రేమికులు గా ఆరాధిస్తారు.అయితే ప్రేమలో ఉన్న గొప్పతనం ఆ మాధుర్యాన్ని వీధి కుక్కలుగా తిరిగే వారు కూడా అన్వయించుకుని చెలామణి అవుతుంటే నవ్విపోతుంది ఈ సమాజం.రెండు శరీరాల మధ్య ఉన్న కామాన్ని వ్యామోహాన్ని కూడా ప్రేమ అనే ముసుగు వేసుకుని బజారు పాలు చేస్తుంటే సిగ్గుతో చస్తుంది ఈ సమాజం.భార్య పిల్లలు ఉన్నా ఇంకో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని పట్టుబడితే ప్రేమ అనే అర్థం పలుకుతూ సిగ్గు విడిచి బ్రతుకున్నా కొంతమంది వెధవలను చూసి పక్కున నవ్వుతోంది ఈ నారీ లోకం.

మిగతా 2లో

## నంద్యాల జిల్లాలో బాలికకు నిప్పంటించిన ప్రేమోన్మాది!

**-నంద్యాల జిల్లా నందికొట్కూరులో ఘటన**
**-ప్రేమించలేదనే కారణంతో బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించిన బాలుడు**
**-బాలుడికి కూడా అంటుకున్న మంటలు**
**-బాలిక మృతి.. బాలుడికి తీవ్ర గాయాలు**

ప్రజాభూమిప్రతినిధి,నంద్యాల:-
నంద్యాల జిల్లా నందికొట్కూరులో దారుణ ఘటన చోటు చేసుకుంది. ప్రేమించలేదనే కారణంతో బాలికపై బాలుడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక మృతిచెందింది. బాలుడికి కూడా మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళితే.. వెల్దుర్తి మండలం సామర్లకోటకు చెందిన బాలిక, కలుగొట్లకు చెందిన బాలుడు ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అయితే, బాలుడు కొంతకాలంగా బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఈ విషయం బాలిక తన పేరెంట్స్‌కు చెప్పింది. దాంతో వారు బాలికను ఆమె అమ్మమ్మ ఉండే నందికొట్కూరుకు పంపించారు. అయినా బాలుడి వేధింపులు ఆగలేదు. ఆరు నెలల క్రితం అతడు నందికొట్కూరుకు వెళ్లాడు. ఈ విషయాన్ని కూడా బాలిక తల్లిదండ్రులకు తెలియజేసింది. దాంతో వారు బాలిక స్నేహితులు ఎవరు వచ్చినా ఇంటికి రానివ్వొద్దని సూచించారు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి దాటాక ఆ బాలుడు ఆమె ఉంటున్న ఇంటికి మళ్లీ వెళ్లాడు. బాలిక నిద్రిస్తున్న గదికి వెళ్లి తలుపు కొట్టాడు.

మిగతా 2లో




# "పవన్ కల్యాణ్‌ను చంపేస్తాం"

## డిప్యూటీ సీఎం పేషీకి బెదిరింపు కాల్స్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను చంపేస్తామని బెదిరింపు కాల్స్ వచ్చాయి. పవన్ ను చంపేస్తామని ఆయన పేషీకి బెదిరింపు కాల్స్ వచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్, అభ్యంతరకర భాషతో మెసేజ్ వచ్చాయని అధికారులు తెలిపారు. బెదిరింపు కాల్స్, మెసేజ్ ల విషయాన్ని అధికారులు పవన్ కల్యాణ్, పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రావడంపై హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత డీజీపీ ద్వారక తిరుమలరావుతో మాట్లాడారు. ఈ చర్యలకు పాల్పడిన వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పవన్ కల్యాణ్ పేషీకి రెండుసార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయని డీజీపీ హోంమంత్రికి తెలిపారు.డిప్యూటీ పవన్ కల్యాణ్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్‌పై హోంమంత్రి వంగలపూడి అనిత ఆరా తీశారు. ఫోన్ కాల్స్, మెసేజ్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యల వెనక ఎవరు ఉన్నా వదిలిపెట్టేది లేదన్నారు. హోంమంత్రి ఆదేశాలతో బెదిరింపు కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఇటీవల రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపారు. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్నారు. ఓ భారీ షిప్ లో తరలిస్తున్న రే,న్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ ఘటనల అనంతరం పవన్ కు బెదిరింపు కాల్స్ రావడంతో పోలీసులు ఈ కోణంలో దర్యాప్తు చేసే అవకాశం ఉంది.



## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా



2

## రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదు :మమతా బెనర్జీ

బంగ్లాదేశ్ నేతల వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మమతా బెనర్జీ



# విజయసాయిరెడ్డి పై కేసులు నమోదు చేస్తాం

-తప్పులు బయటపడుతున్నాయని ఇష్టానుసారం మాట్లాడుతున్నారు
-జైల్లో అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతుంది..
-విజయవాడ సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ..

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
చేసిన తప్పులు బయటపడుతున్నాయనే భయంతో వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. స్థాయి, వయసు మరిచిపోయి చిల్లరగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. చంద్రబాబును విమర్శించినా... తమకు, పవన్ కల్యాణ్ కు మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నించినా విజయసాయిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పద్ధతిగా మాట్లాడాలని హితవు పలికారు. తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసుకోవాలని విజయసాయి ధైర్యంగా చెప్పాలని అనిత అన్నారు. ఆయనపై కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమాలపై కూడా విచారణ జరుగుతోందని... నిందితులను వదిలిపెట్టబోమని చెప్పారు. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు. విజయవాడలోని సబ్ జైలును అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జైల్లో పరిస్థితులను తెలుసుకోవడానికి వచ్చానని చెప్పారు. జైల్లో మౌలిక వసతులపై ఆరా తీయడం జరిగిందని తెలిపారు. సబ్ జైల్లో ఉన్న అధికారులతో మాట్లాడిన ఆమె ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోంమంత్రి అనిత విలేకరులతో మాట్లాడుతూ... సబ్ జైలులో వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి ఆకస్మికంగా రావడం జరిగిందన్నారు.

మిగతా 2లో

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన 20 అడుగుల తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఈ విగ్రహాన్ని రూపొందించినట్లు ప్రభుత్వం పేర్కొంది. వరి, మొక్కజొన్నలు, సజ్జలు, జొన్నలు తెలంగాణ తల్లి చేతిలో కనిపించేలా విగ్రహం రూపొందించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.కవి అందెశ్రీ తోపాటు పలువురు ప్రముఖులను ఈ సందర్భంగా సత్కరించారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెలుగులో ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాన్ని జరపాలని నిర్ణయించింది.

మిగతా 2లో



## రాజకీయ ప్రయోజనాల కోసం మా ప్రభుత్వంపై బురదచల్లేందుకే ఈ డ్రగ్స్ డ్రామా -బొత్స సత్యనారాయణ

2

## ఏపీ రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

ప్రజాభూమి

## ఏపీ రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వైసీపీని వీడి బీజేపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు ఆ పార్టీ సముచిత గౌరవాన్ని ఇచ్చింది. ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా కృష్ణయ్యను బీజేపీ ప్రకటించింది. గతంలో ఆయన వైసీపీ తరపున రాజ్యసభకు వెళ్లారు. ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. మరోవైపు హర్యానా నుంచి రేఖాశర్మను, ఒడిశా నుంచి సుజిత్ కుమార్ ను రాజ్యసభ అభ్యర్థులుగా బీజేపీ నాయకత్వం ఎంపిక చేసింది. వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వాలకు ఆర్ కృష్ణయ్యతో పాటు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావులు కూడా రాజీనామా చేయడం తెలిసిందే. మోపిదేవి, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరారు.

# ప్రేమ రెండక్షరాల పదమా..?

మొదటిపేజీ తరువాయి
ఓ వితంతువు తనకు పెళ్లికి వచ్చిన పిల్లలు ఉండి భార్య పిల్లలు ఉండిన వాడితో సహజీవనం చేస్తుంటే... ఆ యుగపురుసుడు ఇంట్లో భార్యను,ప్రేమస్తున్నా నిన్నే అని ఎంతటి పాడు పనులు చేసిన సరే అంటే ఆ యుగపురుసుడు ఇంకో వివాహిత కోసం అర్రులు చాచుతూ గొప్పలు చెబుతూ బడాయి మాటలు మాట్లాడే నీచులు కూడా ఇదంతా ప్రేమ అంటే ఇంకేమానాలో మరి అర్థం కాని పరిస్థితి. తామంతా సిద్ధాం తాలకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పు కుంటూ వయస్సు మించిన పనులు చేస్తూ సిగ్గు విడిచి కారులో ఒకరు, ఊరికి ఒకరు రంగానికి ఒకర్ని ఎంచుకుని చిల్లర పనులు చేస్తే కూడా దాన్ని కూడా ప్రేమే అంటారంటా ఈ పనికి మాలిన పెద్దమనిషి,అతగాడికి చప్పట్లు కొడుతున్న సిగ్గులేని వానర సైన్యాన్ని ఏమనాలో ఇంకేమానాలో అర్థం కాని పరిస్థితి. ప్రేమించ లేదని పురుగు మందు బాటిళ్ల ను పంపితే వాడిని ఏమ నాలి. వపంపిన వాడు పదహారేళ్ళ పడుచు పిల్లాడు కాదు ఆరుపదుల వయస్సు పైబడి అందులో సగం వయస్సు కూడా లేని ఓ ఆడ పిల్లకి ఉంగరాలు గింగరాలు ఉన్నా యమి ఊరికి ఒకరిని ముంచి చివరికి చితికి చేతపూడి చేసి పంపిన వారు రమనా అని రాలుపోయెలా చేసి రంగులు మారుస్తూ రాక్షసానందం పొందు తుంటె ఇది కూడా ప్రేమే అనాలా.. ఒకడు శారీరక అంగ వైకల్యం ఉన్నా ఒకరితో పిల్లలు కని ఇంకొకరితో చెల్లి అంటూ చెలి ని చేసుకుని ఆ చెల్లి రూపంలో ఉన్న చెలితో కలిపి ఇంకొక కాపురం లో నిప్పులు పోసేంత పని ఆ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసిన కుంటోడు కూడా ప్రేమ అన్న ట్యాగ్ లైన్ వేసుకుని చివరికి కాటికి పోయాడు. ఇక ఆ వంకతో వరుసలు కలిపిన ఓ మాయగాడు వయస్సు కు అయినా విలువ ఇవ్వకుండా వాట్సప్ లలో ముద్దులు పంపుకుంటూ ఉంటే వాడిదొక ప్రేమ.ప్రేమించి పెళ్లి చేసుకోలేదని మర్మాంగాలు కోసేస్తే అది కూడా ప్రేమే. లోకం తెలియక ఉంటే ప్రేమించలేదని యాసిడ్ దాడి చేస్తే అది ప్రేమే.పాచ్చాత్య సంస్కృతికి అలవాటు పడి విచ్చలవిడిగా భరి తెగించి తిరుగుతూ కూడా ప్రేమ అనే పవిత్రమైన అర్థాన్ని కించ పరిచే విదంగా ప్రవర్తిస్తున్న ఈ సిగ్గులేని జనాన్ని కూడా పెద్ద మనుషులుగా చూడడం వల్లే లోకం తెలియని ఎంతో మంది ప్రేమ అనే ముసు గులో వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.అక్రమ సంబందాలకు కూడా ప్రేమ అన్న పవిత్ర మైన పదాన్ని తగిలించి తన్నులాడుకోవడం కూడా జరుగుతుంటె ఇవన్నీ కూడా నేటి యువత రాన్ని మంచి వైపు కాకుండా చెడు వైపు ప్రేరేపితం చేస్తు న్నా యి. సమాజానికి హితం చేయక పోగా సమాజాన్ని మరింత ప్రమాదంలో కి నెత్తివేయబడిడుతున్నాయి అనేక పరిశ్ర మలు. అటు సినిమా రంగం కావచ్చు ఇటు సామాజిక మాధ్యమాలు కూడా యువకుల జీవితాన్ని చిన్నా భిన్నం చేస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు.ఎన్ని అవగాహన సదస్సులు ఎన్ని కఠిన చట్టాలు ఉన్నా పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం మరిన్ని సమస్యలు తెచ్చిపెడుతోందని చెప్పాలి. పైన చెప్పుకున్న సంఘటనలు కేవలం కొన్ని మాత్రమే ఇంకా బోలెడు ఉన్నాయి...ఇప్పటికయినా యువతరం ప్రేమ అనే పదానికి నిజ మైన అర్థం తెలుసుకుని మనుగడ సాగిస్తే మంచిదని అభిప్రాయపడుతున్నారు సమాజ శ్రేయస్సు కోరే పెద్దలు.

## విజయసాయిరెడ్డిపై కేసులు నమోదు చేస్తాం

మొదటిపేజీ తరువాయి
జైలులో మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇటీవల జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై జైలు రికార్డులు పూర్తిస్థాయిలో తనిఖీ చేశా మన్న ఆమె అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందన్నారు. రెండు రోజుల్లో నివేదిక వస్తుందని, నివేదికల ఆధారంగా త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని తప్పు చేసిన ప్రతి ఒక్కరికీ శిక్ష తప్పదన్నారు.జైలు అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందని, రెండు రోజుల్లో నివేదిక వస్తుందని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాకి నాడ పోర్టు కేసులో దర్యాప్తు వేగంగా జరుగుతోందని, వైసీపీ నేతలు గత ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. రాష్ట్ర సంపదను జగన్ అండ్ కో పూర్తిగా దోచుకుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి విజయసాయిరెడ్డిది కాదని, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగ ణి స్తున్నామని విజయసాయిరెడ్డిపై తప్ప కుండా కేసులు నమోదు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని, వస్తున్న ఆరోపణలపై సమాధానం చెప్పాలి తప్ప వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. అధికారులను బెదిరించి వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని, పార్టీలకు పోలీసులు తొత్తులుగా మారితే ఎప్పటికైనా చర్యలు తప్పవన్నారు. పోలీసులు ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని, పోలీసులు ఎక్కడైనా ఏకపక్షంగా వ్యవహరించారని తేలితే వారిపై చర్యలు తప్పవన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం



కూరగాయలు మిల్లెట్స్ పౌడర్ పెసరపప్పు సబ్బులు అమ్మకం జరపడం జరిగింది. ఏపిఎం సభ్యులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ,జి సరస్వతీ, ఏం పుష్పలత, సిహేచ్ సంగీత ఐసీఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి పలాస
పలాస డివిజన్ వజ్రపుకొత్తూరు మండలం లో ప్రకృతి వ్యవసాయం విదానంలో భాగంగా ఎంఎంఎస్ కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా ఆకుకూరలు



# నంద్యాల జిల్లాలో బాలికకు నిప్పంటించిన ప్రేమోన్మాది!

మొదటిపేజీ తరువాయి
దాంతో బాలిక డోర్ తెరిచింది. వెంటనే లోపలికి వెళ్లిన బాలుడు గడియ పెట్టేశాడు. ఆ తర్వాత కాసేపటికే బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దాంతో బాలిక గట్టిగా కేకలు పెడుతూ అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. బాలుడికి కూడా నిప్పు అంటుకోవడంతో గడియ తీసి బయటకు పరుగులు పెట్టాడు. అతడు పారిపోతుండగా కుటుంబ సభ్యులు, స్థానికులు పట్టుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కాలిన గాయాలతో ఉన్న అతడిని 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. బాలిక తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు కోరుతున్నారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

న్యూఢిల్లీ:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) గవర్నర్‌గా రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. బుధవారం నుంచి మూడేళ్లపాటు ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. మల్హోత్రా రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్(IAS) అధికారి. ఆయన కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్, ప్రిన్స్‌టన్ యూనివర్శిటీ, US నుండి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ పట్టా పొందారు.33 ఏళ్ల కెరీర్‌లో మల్హోత్రా పవర్, ఫైనాన్స్, టాక్సేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, గనులు మొదలైన అనేక రంగాలలో పనిచేశారు. రెవెన్యూ కార్యదర్శిగా నియమితులు అవ్వకముందు ఆర్థిక సేవల శాఖలో కార్యదర్శిగా పనిచేశారు. రెవెన్యూ శాఖ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం ఆయనకు రాష్ట్రంతో పాటు కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక, పన్నుల విషయంలో చాలా అనుభవం ఉంది.ప్రత్యక్ష, పరోక్ష పన్నుల కోసం పన్ను విధాన రూపకల్పనలో మల్హోత్రా కీలక పాత్ర పోషించారు. మంగళవారంతో శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ పదవి ముగియనుంది. ఆయన స్థానంలో రిజర్వ్ బ్యాంక్ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టనున్నారు.

# రాజకీయ ప్రయోజనాల కోసం మా ప్రభుత్వంపై బురదచల్లేందుకే ఈ డ్రగ్స్ డ్రామా

### బొత్స సత్యానారాయణ

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:
బ్రెజిల్ నుంచి డ్రగ్స్ అంటూ నాడు హంగామా చేశారని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ తప్పు పట్టారు. కంటైనర్లను సీజ్ చేసి, అరెస్టులు చేశారు. ఇప్పుడు దర్యాప్తులో డ్రగ్స్ లేవు అంటూ సిబిఐ నిర్ధారించిందని మండిపడ్డారు. విశాఖతీరానికి డ్రగ్స్ వచ్చాయంటూ తప్పుడు ఆరోపణలు చేసిన దర్యాప్తు సంస్థలపై చర్య తీసుకోవాలని కోరుతూ దేశ ప్రధాని, హోంమంత్రిని కలుస్తున్నట్లు బొత్స సత్యనారాయణ ప్రకటించారు. విశాఖపట్నంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా డ్రగ్స్ పేరుతో చేసిన హైడ్రామా వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో బయటకు రావాలని అన్నారు. రాజకీయ కక్షసాధింపుకు దర్యాప్తు సంస్థలను పావులుగా వాడుకున్నారని, ఆయా సంస్థలపైన విచారణ జరిగితేనే ఈ మొత్తం వ్యవహారంలో వాస్తవాలు వెలుగుచూస్తాయని అన్నారు. ప్రధాని, హోంమంత్రులు సమయం ఇవ్వకపోతే వారి కార్యాలయాలకు లేఖలు రాస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...బ్రెజిల్ నుంచి విశాఖకు డ్రగ్స్ తో కూడిన కంటైనర్లు వచ్చాయని మా ప్రభుత్వంపై ఒక మచ్చ తీసుకువచ్చేలా ఆనాడు పలు ఆరోపణలు చేశారు. ఆపరేషన్ గరుడ, ఇంటర్ పోల్, సిబిఐలను రంగంలోకి దింపి దర్యాప్తు అంటూ హడావుడి చేశారు. విశాఖ తీరంలో కంటైనర్లను సీజ్ చేయడం, ఒకరిద్దరిని అరెస్ట్ కూడా చేశారు. తీరా ఇప్పుడు సిబిఐ దాదాపు ఎనిమిది నెలల తరువాత ఆ కంటైనర్లలో ఎటువంటి డ్రగ్స్ లేవు అంటూ క్లీన్ చీట్ ఇచ్చింది. ఎన్నికలకు ముందు ఒక్కసారిగా డ్రగ్స్ అంటూ ఎవరు ఈ డ్రామాకు శ్రీకారం చుట్టారు. దర్యాప్తుసంస్థలను పావులుగా వాడుకుని మా ప్రభుత్వంపైన ఎలా బురదచల్లారు, దర్యాప్తు సంస్థలను తప్పుడు విధానంలో ఉపయోగించుకున్నారు, వ్యవస్థలను ఎవరు మేనేజ్ చేశారో బయటకు రావాల్సిన అవసరం ఉంది. ఎన్నికల్లో వైయస్ఆర్సిపిని దెబ్బతీయాలనే కుట్రకోణం కూడా దీనిలో ఉందనే అనుమానాలు ఉన్నాయి.

ఇది మా ప్రభుత్వం పైనే కాదు, దేశ ప్రతిష్టపైన కూడా మచ్చగా మిగిలిపోయే పరిస్థితి ఏ్పడింది. ఇలాంటి దారుణాలకు పాల్పడే వారిని వెలుగులోకి తీసుకురావాలని కేంద్రాన్ని కోరుతున్నాం.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కుంభకోణాలపై వేసిన సిట్ ను, తరువాత వైయస్ఆర్ సిపి ప్రభుత్వం కొనసాగించింది. ఇప్పుడు మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మా హయాంలో భూకుంబకోణాలు జరిగాయని కూటమి పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది. మీకు ధైర్యం ఉంటే సిట్ దర్యాప్తును బైట పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. దీనిలో ఎవరు తప్పు చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతు న్నాం. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రెవెన్యూ సదస్సులకు ముందే సిట్ దర్యాప్తు నివేదికను ఎందుకు బయ ట పెట్టలేదు? వ్యవస్థలను మేనేజ్ చేయడం సీఎం చంద్రబాబుకు అలవాటుగా మారింది. విశాఖ డెయిరీపై విచారణకు సభాసంఘాన్ని నియమిస్తామని ప్రభుత్వం చెప్పిన సందర్భంలో ఉభయ సభలకు సంబంధించిన సభ్యు లను భాగస్వాములను చేయాలని వైయస్ఆర్ సిపి కోరింది. దీనిపై శాసనసభ స్పీకర్, చైర్మన్ లతో కూడా శానసమండలి ప్రతిపక్షనేతగా నేను స్వయంగా మాట్లాడాను. తీరా సభాసంఘంను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల్లో ఎమ్మెల్సీలకు చోటు లేకపోవడం బాధాకరం. ఇది సభా సంప్రదాయం కాదు. దీని వెనుక ఎవరి వత్తిడి ఉందో అర్థం కావడం లేదు. రాజకీయ కారణాలతోనే ఎమ్మెల్సీలకు చోటు కల్పించలేదని భావిస్తున్నాం. వైయస్ఆర్ సిపి ప్రభు త్వం మనబడి నాడు-నేడు పేరుతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపరేఖలను మార్చేందుకు చేసిన పనుల్లో కొన్ని అసంపూర్తిగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాటిని పూర్తి చేయాలని కోరుతున్నాం.

వైయస్ జగన్ అమలు చేసిన ఈ పథకంలో ఆధునీక రూపుదాల్చిన పాఠశాలల్లో కూర్చుని సీఎం చంద్రబాబు మేగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆనాడు మా ప్రభుత్వం పాఠశాలలను ఎంత గొప్పగా తీర్చిదిద్దిందో రాష్ట్ర ప్రజలకు మరోసారి గుర్తు చేశారు. ఇందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం. వైయస్ జగన్ గారిపై కోపంతో నాడునేడు పెండింగ్ పనులను నిలిపివేయ కూడదని, ఈ రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తును రాజకీయాలతో ముడిపెడ్డ కూడదని కోరుతున్నాం.

రాష్ట్రంలో ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలమైంది. రైతులకు మేలు చేసేలా అధికార యంత్రాంగాన్ని సన్నదం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలుగుదేశంకు అనుకూలమైన ప్రతిక ఈనాడులోనే ఈ విషయాన్ని చాలా స్పష్టంగా రాశారు. అధికారులు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అనే విషయాన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి లేదా? అన్నారు.

## రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదు :మమతా బెనర్జీ

కోల్ కత్త: పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్ నేతలు చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులేమైనా లాలీపాప్ తింటూ కూర్చుంటారా? అని చురక అంటించారు. ఇలాంటి వ్యవహారాల్లో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పశ్చిమ బెంగాల్ కట్టుబడి ఉంటుందన్నారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఆమె మాట్లాడారు. బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన దేశ విదేశాంగ కార్యదర్శి ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్నారని, అనవసరంగా ఇక్కడి వారు ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు.బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, అక్కడి నేతల వ్యాఖ్యలను బెంగాల్‌లోని ఇమామ్‌లు కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు. అక్కడ పరిస్థితులు మరింత దిగజారితే అక్కడి మన బంధువులు, మిత్రులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఏదైనా మాట్లాడితే సంయమనం పాటించాలన్నారు. పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు.పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమ దేశానికి హక్కులు ఉన్నాయని ఇటీవల ఢాకాలో ఏర్పాటు చేసిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇది చర్చనీయాంశంగా మారింది.

## విశాఖ పోర్టులో 480 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం
పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ పోర్టులో నేడు ఆకస్మిక తనిఖీలు చేశారు. వైజాగ్ పోర్టు బియ్యం స్మగ్లింగ్ కు గేట్ వే గా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల పోర్టులో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ అకస్మిక తనిఖీల్లో బియ్యం అక్రమ రవాణ బాగోతం వెలుగుచూసింది. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్ లో ఎగుమతికి సిద్ధంగా ఉంచిన బియ్యంను సీజ్ చేశారు.రాయపూర్ కు చెందిన ఎ జి ఎస్ ఫుడ్స్ పేరుతో కన్ సైన్ మెంట్ ఉంది. 480 మెట్రిక్ టన్నుల సివిల్ సప్లైస్ బియ్యంను ప్రత్యేక బృందాలు సీజ్ చేశాయి.కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో బియ్యం అక్రమ రవాణకు గత రెండు నెలలుగా విశాఖ పోర్ట్ ను ఎంచుకున్నట్లు గుర్తించారు.'గత మూడేళ్లలో కాకినాడ పోర్టు నుంచి కోటి 38లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం అక్రమ రవాణ అయ్యింది. విశాఖ నుంచి 36 వేల మెట్రిక్ టన్నులు అక్రమ రవాణ జరగగా.. దాని విలువ రూ.12 వేల కోట్లుగా గుర్తించాం. కాకినాడ పోర్టుపై నిర్భంధం పెరగడంతో ఇక్కడ నుంచి రెండు నెలల్లో 70 వేల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు తరలిపోయింది. చెడిపోయిన బియ్యం అక్రమ రవాణ చేయడం వల్ల దేశానికి చెడ్డపేరు వస్తోంది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు



# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ తల్లి జాతి అస్తిత్వ, ఆత్మగౌరవ ప్రతీక కాబట్టి.. చిత్ర రూపాన్ని వక్రీకరించడం, వేరే విధంగా చూపడాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. తెలంగాణ రూపాన్ని వక్రీకరించడం, వేరే విధంగా చూపడాన్ని నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ చిత్రాన్ని బహిరంగంగా లేదా సోషల్ మీడియాల్లో మాటలు, చేతలతో అగౌరర్చడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానించడం, కించపరచడాన్ని నేరంగా పరిగణించనున్నట్లు పేర్కొంది.ఇక నుంచి డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాన్ని రాష్ట్ర, జిల్లా, మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికార కార్యక్రమంగా జరుపుకోవాలని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర బహుజనుల పోరాట పటిమ, సాంస్కృతిక, సంప్రదాయక, వ్యవసాయ పద్ధతులను, శ్రమించే జీవనశైలిని, భావితరాలకు స్ఫూర్తిని కలిగించే చిహ్నంగా తెలంగాణ తల్లి ఉండాలని ప్రభుత్వం భావించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. మరోవైపు, సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపన గురించి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

"చరిత్ర ఉన్నంతవరకు తెలంగాణ ప్రజల గుండెల్లో మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే అంశాన్ని ఈ రోజు మీ అనుమతితో నేను పవిత్ర శాసనసభలో ప్రస్తావిస్తున్నానని.. పేర్కొంటూ.. "నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ తల్లి కంజాత వల్లి.. అన్న మహాకవి దాశరథి మాటలు నిత్య సత్యాలు తెలంగాణ జాతికి నిరంతర స్ఫూర్తి వ్యాఖ్యలు. ఈ భూ ప్రపంచంలోని ఏ జాతికైనా గుర్తింపు గౌరవం ఆ జాతి అస్తిత్వమే. అస్తిత్వానికి మూలం సంస్కృతి. ఆ సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీఎస్'ను 'టీజీ'గా మార్చాం

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈరోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఎన్నో ఏళ్ళు అవహేళనకు గురైందన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరిలూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు.

### డిసెంబర్ 9కి ప్రత్యేకత ఉంది: భట్టివిక్రమార్క

తెలంగాణ ఇస్తున్నట్లు కేంద్రం నుంచి తొలి ప్రకటన వచ్చింది డిసెంబర్ 9వ తేదీనే అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నట్లు చెప్పారు. కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు ఆంక్షలు నెరవేరలేదన్నారు. తొమ్మిదిన్నరేళ్లు ప్రజలు నిర్బంధాల మధ్య గడిపారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక హామీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# బంధనలు పాటించని 18 ఇసుక బోట్స్ సీజ్

**ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది - క్రిమినల్ కేసులు నమోదు కు చర్యలు**

**రాజమహేంద్రవరం ధోబి ఘాట్ వద్ద 8 బోట్స్ సీజ్**

**జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

కొవ్వూరు వైపు ఏలినమ్మ ఘాట్ వద్ద 10 బోట్స్ ద్వారా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న బోట్స్ ను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మొత్తం 18 బోట్స్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. రైలు కం రోడ్డు బ్రిడ్జి , గ్రామన్ బ్రిడ్జి సమీపంలో ఇసుకను తీయరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు బోట్స్ మెన్ సొసైటీ వారు వారికి కేటాయించిన ప్రదేశాల్లో ఎక్కువగా నీరు ఉందని సాకు చెబుతు నిబంధనలకు విరుద్ధంగా రోడ్ కం రైలు బ్రిడ్జి, గ్రామన్ బ్రిడ్జి సమీపంలో అక్రమంగా ఇసుక తీసి తరలిస్తున్న 18 బోట్స్ ను సీజన్ చేయడం జరిగింది. అదేవిధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న బోట్స్ మెన్ సొసైటీ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ చిన్న రాయుడు తెలిపారు.

# సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

**డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన, ఐఏఎస్**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



డయల్ యువర్ కమిషనర్, ప్రజా వ్యతిరేక ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, ఐఏఎస్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికికమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఆరుగురు డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను ఆధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 14 వరకు అర్జీలు అందాయి. వాటిపై అదనపు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎస్ఈ కామేశ్వరరావు, మేనేజర్ శిరీష్, అకౌంటెంట్ సత్యనారాయణ, ఏడీహెచ్ సిరిల్, టీపీఆర్వో శైలజ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి మాత అవార్డు అందుకున్న పేదలడాక్టర్ చప్పిడి !

## ఉచిత వైద్య సేవలకు,నిరుపేదల వైద్యుడిగా అవార్డుకు అర్హుడు.

## మేధావులతో పరిచయం పూర్వజన్మ సుకృతం.





ప్రజాభూమి, రామచంద్రపురం.

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల డాక్టర్ గా పేరొందిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు గోదావరి మాత అవార్డు అందుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆయన విషయాన్ని తెలియజేశారు.చారిత్రాత్మక పద్మినిపురం పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలో శ్రీ రుద్రరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఆర్ ఎస్ రాజు చంద్రావతి దంపతుల జయంతోత్సవ సభ ఆర్యవైశ్య వర్తక సంఘం భవనం నందు శ్రీ ఆర్ .వి ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది .ముఖ్యఅతిథిగా పశ్చిమగోదావరి జిల్లా సహృదయమండలి ప్రధానకార్యదర్శి ఇందుకూరి బాల భాస్కర వెంకట వరప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కళలు సాహిత్య వైద్య మొదలైన రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన వారిని ప్రేమాభిమానములతో గోదావరి మాత అవార్డు పురస్కారాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని గత 27 సంవత్సరాల నుంచి ఈ అవార్డు ప్రధాన కార్యక్రమాలు ప్రస్తుతం వారి తల్లిదండ్రుల 95వ జయంతి సందర్భంగా ఇవ్వడం గర్వకారణం అని తెలియజేశారు. కాకినాడ నుండి పేదల వైద్యుడిగా అందరి వాడుగా సాంఘికంగా సేవా రంగంగా వైద్య రంగంలోనూ ఉచిత వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావును గోదావరి మాత అవార్డుతో సత్కరించారు.అవార్డు గ్రహీత డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఇంత దూరం నన్ను పిలిచి ఇంత మంది మేధావులతో నాకు పరిచయం కావటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ నన్ను కన్న తల్లిదండ్రులకు అంజలి ఘటిస్తూ ఆర్ వి ఎస్ రాజు వారి సతీమణికి కృతజ్ఞతాభివందనం తెలియజేయడం జరిగింది .కానూరి బద్రీనాథ్ మాట్లాడుతూ ఆర్ వి ఎస్ రాజు ఆత్మ తృప్తిగా మనస్సాక్షిగా ఏవైనా ఏ పనైనా చేస్తారని అలాగే ప్రతి ఒక్కరిని ఆదుకుంటారని తెలియజేశారు కార్యక్రమంలో రాజమండ్రి నుంచి శ్రీమతి రమాదేవి లెక్చరర్ చిత్రలేఖన రంగం నుంచి తణుకు శాస్త్రి సాహసరంగా నుంచి శ్రీనివాస్ వర్మ ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత కానురి బద్రీనాథ్ గణపవరం ప్రముఖులు ఆర్యవైశ్య వర్తక సంఘ సభ్యులు అలయన్స్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు బీసీ ఎంప్లాయిస్ తూర్పుగోదావరి అధ్యక్షులు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు

# వైయస్ జగన్ రెడ్డి KSEZ భూమిలో చేసిన అవినీతి, అక్రమాలపై చర్చ రావాలని సవాల్ విస్తున్న వర్మ

**"మేము ఉప్పాడ సెంటర్లో చర్చికి సిద్ధమయ్యాం మీరు ఎక్కడ పారిపోయారా వైసిపి నాయకులు అన్న వర్మ"**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపుర పట్టణంలో ఆదివారం ఉప్పాడ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ వైసిపి వైయస్ జగన్ వైసిపి నాయకులు పైన సవాళ్లు ఇస్తున్న వర్మ మీరు తప్పు చేయకపోతే నడిరోడ్డుపై ఉప్పాడ సెంటర్లో చర్చికి రండి నేను రెడీ మీ రెడీనా నేను చర్చికి సిద్ధం అంటూ సోమవారం మూడు గంటలకి టిడిపి ఆఫీసు నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తో ఉప్పాడ సెంటర్ వరకు రాలీగా నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. ఉప్పాడ మెయిన్ సెంటర్లో చైర్స్ బలలో వేసుకుని కూర్చొని మేము ఇక్కడ చర్చికి సిద్ధంగా ఉన్నాం మీరు ఎక్కడ చేసిన తప్పులు బయటపడతాయని పారిపోయారా లేక తప్పించుకున్నారా అని సవాల్ విసిరిన వర్మసమావేశానికి రావాలని YCP మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాజీ మంత్రి తాడిశెట్టి రాజా ఎమ్మెల్యే వంగా గీత ఎక్కడ దాక్కున్నారు దమ్ముంటే చర్చికి రండి భయపడ్డారా సవాళ్లు ఎదుర్కో లేనప్పుడు తప్పుడుగా మాట్లాడకూడదు ఖబడ్దార్ అని వార్నింగ్ ఇచ్చిన వర్మ. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నల్లా శీను కౌన్సిలర్ బంగారు బాబు రాయుడు శ్రీను బాబు పార్టీ నాయకులు కొండేపూడి ప్రకాష్ ఇల్లు చిన్న అడ్డూరు శీను వరలక్ష్మి సుబ్బారావు ప్రసాదు వెంకటేశ్వరరావు సత్తిబాబు నాగేశ్వరావు రమణ రాజు తిరుమల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 36 కేంద్రీయ విద్యాలయాలు, 15 జవహర్ నవోదయ విద్యాలయాలు పనిచేస్తున్నాయి.

**- కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడి.**

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా బదులిచ్చిన కేంద్ర మంత్రి.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్) సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 36 కేంద్రీయ విద్యాలయాలు, 15 జవహర్ నవోదయ విద్యాలయాలతో సహా దేశవ్యాప్తంగా 1253 కేంద్రీయ విద్యాలయాలు, 653 నవోదయ విద్యాలయాలు పనిచేస్తున్నాయని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి ప్రకటించారు.కేంద్రీయ విద్యాలయాలు (కెవి), జవహర్ నవోదయ విద్యాలయాలు (జెఎన్‌వి) ఏపీతో పాటు దేశవ్యాప్తంగా ఎన్ని పనిచేస్తున్నాయని, కొత్తగా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలపై



పార్లమెంట్ శీతా కాల సమా వేశాల సంద ర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభ లో సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లికిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.రక్షణ, పారా-మిలటరీ సిబ్బంది, సెంట్రల్ అటానమస్ బాడీలు, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లు ( పి ఎస్ యు లు), సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ ( ఐ హెచ్ ఎల్ )తో సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విద్యా అవసరాలు తీర్చడానికి కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మంత్రి బదులిచ్చారు. నవోదయ విద్యాలయ పథకంలో భాగంగా దేశంలోని ప్రతి జిల్లాలో ఒక నవోదయ విద్యాలయాన్ని ప్రారంభించాలని భావిస్తున్నామని, వంద శాతం పట్టణ జనాభా ఉన్న ఆరు జిల్లాలు కాకుండా, ఈ పథకాన్ని ఆమోదించిన రాష్ట్రాలు, అన్ని జిల్లాలు (31.05.2014 నాటికి) ఈ పథకం పరిధిలోకి వచ్చాయని, కొత్తగా నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడం కూడా నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, శాశ్వత భవనాల నిర్మించడానికి అవసరమైన భూమి సేకరణ, తాత్కాలిక అద్దె భవనాలు, సంబంధిత రాష్ట్ర ప్రభు త్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సుముఖతపై విద్యాలయ ఏర్పాటు ప్రక్రియ ఆధారపడి ఉంటుందని మంత్రి తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఆరు జిల్లాల్లో ఏర్పాటు చేయలేదని, వాటిలో సెంట్రల్ ఢిల్లీ ( ఏం సిటీఆఫ్ ఢిల్లీ), న్యూఢిల్లీ ( ఎన్ సి టి ఆఫ్ ఢిల్లీ), ముంబై (మహారాష్ట్ర), ముంబై సబ్-అర్బన్ (మహారాష్ట్ర), హైదరాబాద్ (తెలంగాణ), కోల్‌కతాలో (పశ్చిమ బెంగాల్) ఉన్నాయని, తమిళనాడు రాష్ట్రంలోని 38 జిల్లాల్లో ఇంకా నవోదయ విద్యాలయ పథకాన్ని ఆమోదించలేదని మంత్రి పేర్కొన్నారు.

# పటిష్ట సమన్వయం, పర్యవేక్షణతో అర్జీలను పరిష్కరించండి

**- ప్రజాసమస్యల పరిష్కార వ్యవస్థకు 120 అర్జీలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలను పటిష్ట సమన్వయం, పర్యవేక్షణతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, ఎస్‌వోపీ ప్రకారం నాణ్యతతో పరిష్కరించాలని.. ఇందుకు జిల్లాస్థాయి అధికారులు.. క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మొత్తం 120 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 52 అర్జీలు ఉన్నాయి. పురపాలక, పట్టణాభివృద్ధికి సంబంధించి 24, పంచాయతీరాజ్‌కు సంబంధించి 13, పోలీస్ 8, విద్య 4, పౌర సరఫరాలు 3, విభిన్నప్రతిభావంతులు 2, ఉపాధి కల్పన 2, హౌసింగ్ 2, హెల్త్ 2, దేవాదాయ శాఖ, మైన్స్ అండ్ జియాలజీ, మత్స్య శాఖ, నేషనల్ హైవే, స్కిల్ డెవలప్మెంట్, అటవీ, డీఆర్డీఏ,వ్యవసాయ శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ వచ్చాయి. వీటిని నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయండి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 37, 54, 55 డివిజన్లో పర్యటించి కెనాల్ రోడ్, గాంధీ బొమ్మ సెంటర్, వించిపేట, నిజాం గేట్, ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కెనాల్ రోడ్లో పైప్లైన్ కోసం తవ్వేసిన రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి భవాని దీక్షల కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెయిన్ బజార్ వద్ద జరిగే ఎల్.ఎన్. టీ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి కాళేశ్వర రావు మార్కెట్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. 55 వార్డులో జరిగే సిసి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు, క్యూరింగ్ కోసం తీసుకునే చర్యలను పటిష్టంగా ఉండేటట్టు చూసుకొని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. రోడ్డు వేసేటప్పుడు ప్రజలకి ఎటువంటి ఇబ్బంది కలకుండా ప్రత్యామ్నాయ మార్గం ఉండేటట్టు చర్యలు తీసుకుంటూ రోడ్లు వేయాలని ఆదేశించారు. తదుపరి నైజం గేట్ వద్ద ఔట్ ఫాల్ డ్రైన్ లో జరిగే డీసిల్టింగ్ పనులను పరిశీలించారు, ఎస్కలేటర్ ను తక్షణమే మరమ్మత్తు చేసి వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఉన్నారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జరుగుతున్న డీజిల్టింగ్ పనులను పరిశీలించారు, నాలా మాన్ తీస్తున్న డ్రైన్ లను పరిశీలించి అవసరమైన చోట్ల గ్రీటింగ్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు

# ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలి

**- పీఎం సూర్య ఘర్ కార్యక్రమం ప్రయోజనాలను ప్రజలకు వివరించాలి**

**- స్పెషల్ డ్రైవ్‌తో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి**

**- లబ్ధి పొందేందుకు ఆన్‌లైన్లో తేలిగ్గా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు**

**- విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (సౌర విద్యుత్) పథకం అమలుతో జిల్లాలోని ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలని.. ఆర్థిక చేయూతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కీలకమైన ఈ పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు.

సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం-జిల్లాస్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశం జరిగింది. ఇందులో ఏపీ సీపీడీసీఎల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పాటు వివిధ ఏజెన్సీల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి 13న గౌరవ ప్రధాని ప్రారంభించిన పీఎం సూర్యఘర్ ద్వారా ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని.. అదే విధంగా వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాల సాధనకు పునరుత్పాదక ఇంధన వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ప్రధానమని, ఈ నేపథ్యంలో పీఎం సూర్యఘర్ రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని సూచించారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన రూ. 1,02,000ను తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. వినియోగ అవసరాన్నిబట్టి 1కేడబ్ల్యూ, 2కేడబ్ల్యూ ప్యానళ్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. తొలుత ఇతరుల్లో స్ఫూర్తినింపేలా స్వయం సహాయక సంఘాల మహిళలుబీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా తోడ్పాటునందించాలన్నారు. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా %ఒఒ.జూఎంబతీఝస్త్రఘ్తీ.స్త్రశీజ.అఅ% ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల నేపథ్యంలో పీఎం సూర్యఘర్‌పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## అయిదు ఆదర్శ సౌర గ్రామాల గుర్తింపు:

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశంలో జిల్లాలో బూదవాడ (జగ్గయ్యపేట), వెల్వడం (మైలవరం), పరిటాల (కంచికచర్ల), కంభంపాడు (ఎ.కొండూరు), షేర్ మహమ్మద్ పేట (జగ్గయ్యపేట) గ్రామాలను ఆదర్శ సౌర గ్రామాలుగా గుర్తించారు. దేశంలో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా అయిదు వేలకు పైబడి జనాభా ఉన్న గ్రామాలను గుర్తించి, ఆదర్శ సౌర గ్రామాల కాంపొనెంట్‌ను అమలుచేస్తున్నారు. ఈ గ్రామాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగంలో పోటీతత్వాన్ని పెంచి, త్వరితగతిన 100 శాతం లక్ష్యాన్ని చేరుకున్న గ్రామాలకు రూ. కోటి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుంది.

సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, నోడల్ అధికారి ఎం.భాస్కర్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి, ఎన్ఆర్ఈడీసీఏపీ కోఆర్డినేటర్ మురళి, ఏపీసీపీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఇటుకల వ్యాపారి మృతి

ప్రజాభూమి నర్సీపట్నం



నర్సీపట్నంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇటుకల వ్యాపారి మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి పట్టణ పోలీసుల ద్వారా అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నర్సీపట్నం మున్సిపాలిటీలోని రామారావు పేటలో ఇటికెల వ్యాపారం చేసే గంగుబోగుల రాంబాబు నివాసం ఉంటున్నారు. ఆదివారం పిక్నిక్ కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో జోగినాధుని పాలెం నుండి అబిద్ సెంటర్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడు రాంబాబుకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోమవారం ఉదయం పోస్టుమార్టం అనంతరం భౌతికకాయాన్ని కుటుంబానికి అప్పగించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇపిరాక్ మైనింగ్ సంస్థ చే ఎస్ఆర్‌కెఆర్ విద్యార్థులకు స్కాలర్షిప్‌లు

ప్రజాభూమి భీమవరం



ఇపిరాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న పదిమంది విద్యార్థిని విద్యార్థులకు 25వేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్ లు సోమవారం అందించారు. ఇపిరాక్ మైనింగ్ సంస్థ పంపించిన చెక్కులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ మైనింగ్ సంస్థ విద్యార్థుల సామాజిక, ఆర్థిక, గ్రామీణ , విద్యా ప్రగతి నేపథ్యాలను పరిశీలించి విద్యా ప్రోత్సాహం కింద స్కాలర్షిప్ లు అందించడం పట్ల ఆయన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి స్కాలర్షిప్లు విద్యార్థులు చదువులో మరింత ఉన్నత స్థానానికి వెళ్లేందుకు ప్రోత్సాహకారిగా నిలుస్తాయి అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ మురళీ కృష్ణంరాజు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డీన్ డాక్టర్ కేఆర్ సత్యనారాయణ లు మాట్లాడుతూ " ఇపిరాక్ స్కాలర్షిప్ అవార్డు ప్రోగ్రాం- 2024 " పేరిట ఇపి రాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా పలు అంశాలను పరిగణలోకి తీసుకొని తమ కళాశాలలో విద్యార్థులకు స్కాలర్షిప్లు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రతి ఏటా కొంతమంది విద్యార్థులకు కూడా ఆ సంస్థలో ఉద్యోగాలు అందించటం అభినందనీయం అన్నారు.

## చిన్న తిరుపతి దేవస్థానం ధర్మకర్త సుధాకర్ రావు పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే మద్దిపాటి

ప్రజా భూమి, ద్వారకాతిరుమల



వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అనువంశిక ధర్మకర్త దేవస్థానం చైర్మన్ రాజా సూరనేని వెంకట సుధాకర్ రావు జన్మదిన వేడుకలు మైలవరం లో పాల్గొన్న గోపాలపురం నియోజక వర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్‌తో కలిసి , చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వసతి సౌకర్య పథకం బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యులు నివృత్తి రావు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస మూర్తి,దేవస్థానం ఈ ఈ భాస్కర్, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కుంగ్ ఫ్యూ అండ్ కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ..

ప్రజా భూమి ఆలమూరు



జాతీయస్థాయి కుంగ్ ఫ్యూ అండ్ కరాటే పోటీలలో ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచినట్లు ఆ సమస్త గ్రాండ్ మాస్టర్ కే సత్తిబాబు తెలియజేశారు. ఈనెల 8వ తేదీన చిలకలూరిపేటలో న్యూ షావులిన్ కుంగ్ ఫ్యూ అకాడమీ వారు నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ జాతీయస్థాయి కుంగ్ ఫ్యూ అండ్ కరాటే పోటీలలో వారియర్ మంక్స్ కుంగ్ ఫ్యూ విద్యార్థులు పలు విభాగాల్లో పథకాలు సాధించారన్నారు. వివరాలు ప్రకారం గర్ల్స్ వైట్ బెల్ట్ విభాగంలో మేడపాటి మానస్వి రెడ్డి గోల్డ్ మెడల్,తలంతం శ్రీ మన శ్రీ గోల్డ్ మెడల్,ఎల్లో బెల్ట్ విభాగంలో మేడపాటి గీతిక రెడ్డి సిల్వర్ మెడల్,బాయ్స్ జూనియర్ ఎల్లో బెల్ట్ విభాగంలో వెన్నేటి కిరణ్ సంపత్ గోల్డ్ మెడల్,ఆరంజ్ బెల్ట్ విభాగంలో సుప్రజ సాయి లక్కీ గోల్డ్ మెడల్, సీనియర్స్ బ్లూ బెల్ట్ (ఏ) విభాగంలో కర్రీ జై దుర్గా సాయి సిల్వర్ మెడల్, ఎల్లో బెల్ట్ విభాగంలో డి గోవిందరాజు గోల్డ్ మెడల్, బి సూర్య సిల్వర్ మండల్, అరేంజ్ బెల్ట్ విభాగంలో డి అఖిల్, బి శంకర్ గోల్డ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు.గెలుపొందిన విద్యార్థుల్ని గ్రామానికి చెందిన నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి ( బట్టి శ్రీను),గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి),నామాల సూరిబాబు,వారియర్ మంక్స్ కుంగ్ ఫ్యూ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి,సెక్రెటరీ కే సత్తిబాబు,కోచ్ పి నాని బాబు,శివ సురేష్, తదితరులు అభినందించారు.

## వివిధ ఎక్సైజ్ కేసులో ఇద్దరు మహిళల పైన పై కేసు నమోదు

ప్రజా భూమి, చింతలపూడి



ఎక్సైజ్ తనికెలలో ఇరువురి మహిళలు పైన కేసు నమోదు చేసినట్లు ఎక్సైజెస్ ఎస్సై నరసింహారావు చెప్పారు

ప్రోహిబిషన్ & ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, శ్రీలత , డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ ( డిపిఈ ఓ ) ఏలూరు జిల్లా ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల టి.నరసాపురం మండలం మెట్టగూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా మెట్టగుడెం గ్రామమునకు చెందిన పలగాని రాటాలు అను మహిళ వద్ద నుండి (5) లీటర్ల నాటు సారయిను స్వాధీన పరుచుకొని, ఆ మహిళ ను అదుపులో తీసుకొని, స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి నందు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

టి.నరసాపురం మండలం వల్లంపట్ల గ్రామం లో పాత నాటు సారాయి పరారీ కేసులో నిందితురాలైన బాలిన మహాలక్ష్మి అను మహిళను ఈ రోజు అదుపు లో తీసుకొని స్థానిక ఎక్సైజ్ స్టేషన్ లో నమోదు కాబడిన కేసు లోని నిందుతురాలును చింతలపూడి కోర్టులో హాజరు పరచగా , సదరు మహిళను రిమాండ్ విధించారు.

అలాగే వారిరువురు ను 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ టి. నరసాపురం వారి ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ కేసు కట్టారు. ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహారావు ,అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం అందరి బాధ్యత

**-భీమవరం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు.**

ప్రజాభూమి భీమవరం




ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టు కుని చేతి గుడ్డ సంచులు, గన్ని సంచులు ప్రతి నిత్యం వినియోగించుకుంటూ పర్యావరణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ముఖ్యంగా ప్రజల్లో మహిళల ద్వారానే చైతన్యం కలుగుతుందని, జిల్లా ప్రధాన కేంద్రమైన భీమవరం, పట్టణంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ల ఆదేశాల మేరకు భీమవరం మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి నేతృత్వంలో ప్రతిరోజు స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భీమవరం, ఆధ్యాత్మిక చైతన్య గ్రూపు మహిళలు చేతి గుడ్డ సంచులు వాడదాం-పర్యావరణం పరిరక్షిద్దాం అంటూ ర్యాలీలో పాల్గొన్నారని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ,సి . హెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం నాడు పంచారామక్షేత్రాల్లో ఒకటైన శ్రీ ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి ఆలయం వద్ద సోమగుండం చెరువు ప్రాంతంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని -ప్లాస్టిక్ కవర్లు నిషేధిద్దాం-చేతి గుడ్డ సంచులు వాడుకుందాం -అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి కారకాలైన ప్లాస్టిక్ కవర్లు నిరోధించడానికి, ప్రత్యామ్నాయంగా ప్రతి ఒక్కరూ చేతి గుడ్డ సంచులను ఉపయోగిస్తూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం అంటూ, ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తున్న భీమవరం ఆధ్యాత్మిక చైతన్య గ్రూపు మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ కోశాధికారి గ్రంధి కుమార్ వెంకటేశ్వర ప్రసాద్ కొంతమంది మహిళలకు గుడ్డ సంచులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సరిపెల్ల రజిని, వేగి వాణిశ్రీ, దేవి, విజయలక్ష్మి, దుర్గా, శ్రీవల్లి ,సుబ్బలక్ష్మి, రామలక్ష్మి, సరస్వతి, అనంతలక్ష్మి సత్య శ్రీ, చంద్రకళ, శ్రీదేవి, లీల ,మహిళా సభ్యులు, మున్సిపల్ డివిజన్ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీఏసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి కి మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో సత్కారం...

ప్రజాభూమి భీమవరం



రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన పీఏసీ చైర్మన్ గా నియమితులైన భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ను మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో కోస్టల్ సిటీ సెంటర్ వద్ద సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు,కో.కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, కారుమూరి సత్యనారాయణ మూర్తి,పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు, కొత్త శ్రీనివాస్, కోట్ల నాని మాట్లాడుతూ మూడు పర్యాయాలు భీమవరం ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో ఎన్నికైన రామాంజనేయులు కు ఎంతో కీలకమైన పదవి ఇవ్వడం సముచితమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిం చారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మార్నింగ్ కాఫీ క్లబ్ పేరుతో అందరూ కలిసి మెలిసి ఉంటూ ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని, క్లబ్ సభ్యులందరూ కలిసి కుటుంబ సభ్యులతో సహా తనను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. తన విజయానికి కూడా వీరందరూ ఎంతో కృషి చేశారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొండా హనుమంత రావు, చలపతి శ్రీనివాస్,బొండాడ బంగార్రాజు, జూలూరి రాజా,కనగర్ల రామకృష్ణ,బంగారు రాము,చవ్వా భామకృష్ణ మూర్తి, కనగర్ల కిషోర్, కోట్ల ప్రసాద్, జూలూరి రాజా, చవ్వ శ్రీనివాససుబ్బారావు, గుండు కిషోర్, సకల కుమార్, సన్నిధి గుప్తా, కంచర్ల భాస్కరరావు గుప్త, పులవర్తి రామకృష్ణ తోపాటు క్లబ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మలేసియాలో జరిగిన కరాటే పోటీల్లోని విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాభూమి భీమవరం



మలేసియాలో జరిగిన కరాటే పోటీల్లో బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించిన క్రీడాకారులు అశ్విని, ప్రియ, జెస్సీ లు అభినందనీయులని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ నాగరాణి విద్యార్థులను అభినందించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ సాధన ఉంటే సాధించలేనిది లేదని, కరాటే చాలా కష్టతరమైన క్రీడా అని, ఇటువంటి అనాధ ఆశ్రమ విద్యార్థులను ప్రోత్సహించి మలేసియా పోటీలకు అర్హత సాధించేలా తర్ఫీదు ఇచ్చి ఆ పోటీల్లో బంగారు వెండి కాంస్య పతకాలను సాధించడం గొప్ప విశేషమని అన్నారు. గత 4 ఏళ్లుగా ఈ క్రీడాకారులు సాధించిన ఫలితాలను మెడల్స్ చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రంగసాయి మాట్లాడుతూ మలేసియా దేశంలో జరిగిన కరాటే పోటీల్లో ఈ ముగ్గురు విద్యార్థులతో పాటు 11 దేశాల్లోని 16 మంది ఎంపిక అయ్యారని, వారిలో ఈ ముగ్గురు విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించారని, త్వరలో జరిగే ఒలింపిక్స్ కూడా దాతల సహకారం సంపూర్ణంగా అందిస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఇమ్మాన్యుయేలు అనాధ ఆశ్రమం డైరెక్టర్ ఎన్ఎస్ పాల్ మాట్లాడుతూ ఈ విద్యార్థులు ఎస్ జేజిఎం హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నారని, ఒలింపిక్స్ పోటీలకు సంపూర్ణ శిక్షణ అందిస్తామని అన్నారు.

## విశ్వ గురు నేషనల్ అవార్డు అందుకున్న విజయ్

ప్రజాభూమి, ద్వారకాతిరుమల



విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ 2024 సంవత్సరం కార్యక్రమాన్ని హైదరాబాదులో టూరిజం ప్లాజా లో ఘనముగా నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న జాతీయ స్థాయి రోయింగ్ క్రీడాకారుడు ఊదర్ల విజయ్ విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ నేషనల్ అవార్డును తెలంగాణ హైకోర్టు జడ్జి సురేపల్లి నంద, విశ్వగూరు వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ చేతుల మీదగా నేషనల్ అవార్డును అందుకున్నారు. రోయింగ్ అండ్ సేఫక్ తక్రా అనే రెండు విజయన్న క్రీడల్లో 13 సార్లు నేషనల్ ఛాంపియన్షిప్స్ లో పాల్గొని రెండు బంగారు పథకాలు రెండు కాంక్ష పథకాలు జాతీయ స్థాయిలో సాధించి జంగారెడ్డిగూడెం కరటం జలాశయం లో వాటర్ స్పోర్ట్స్ అకాడమీ లో కోచింగ్ అండ్ ఇన్చార్జిగా విధులు నిర్వహించి, ద్వారకాతిరుమల గ్రామంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించి 80 మంది పిల్లలకి ఫ్రీ సమ్మర్ కోచింగ్ ఇచ్చి స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంపు సర్టిఫికెట్లు కూడా అందజేశారు. వైయస్సార్ క్రీడా ప్రోత్సహం ద్వారా 25వేల అందుకున్నారు. అలాగే పంజాబ్ లో జరిగిన నేషనల్ ఛాంపియన్స్ టీం మేనేజర్ గా విధులు నిర్వహించారు. ఇలా క్రీడల్లో తనదైన ప్రతిభ కనబరిచిన ఓదరులు విజయ్ కి అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ చైర్మన్ సత్య వోలు రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు వైద్య విద్య మరియు అనేక రంగాల వ్యక్తులు కూడా అవార్డులో గెలుపొందారని వారు తెలిపారు.

## నవ ఆవిష్కరణలకు వేదిక.. పాలీటెక్ ఫెస్ట్

**- కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రాజెక్టులు**

**- రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

నవ ఆవిష్కరణలకు పాలీటెక్ ఫెస్ట్ ఓ గొప్ప వేదిక అని.. యువ మెదళ్ల నుంచి వచ్చిన కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా విద్యార్థుల ప్రాజెక్టులు ఉన్నాయని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు అన్నారు. సోమవారం విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలీటెక్ ఫెస్ట్-2024ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ జేడీ వి.పద్మారావు.. ఎస్‌బీటీఈటీ కార్యదర్శి జీవీ రామచంద్రరావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేడీ పద్మారావు మాట్లాడుతూ రీజనల్ పాలీటెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అయిదు ప్రభుత్వ, 10 ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 129 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. కళాశాలలో చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త ఆలోచనలకు ఆచరణ



రూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. రియల్‌టైమ్ టెక్నాలజీస్‌కు సంబంధించి ప్రాక్టికల్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి ఫెస్ట్‌లు దోహదం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానిక 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి, వివిధ విభాగాధిపతులు, వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కావిడ ఉత్సవం



ప్రజాభూమి, ద్వారకాతిరుమల

చిన్న వెంకన్న ఆలయ ఉపాల యమైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయంలో షష్టి ఉత్సవాలు వైభవముగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం కావిడి ఉత్సవాన్ని అత్యంత వైభవముగా మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ గ్రామ పురవీధులలో నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిషష్టి కళ్యాణ ఉత్సవం అయిన మరుసటి రోజు కావిడ ఉత్సవం జరపటం ఇక్కడ సంప్రదాయంగా వస్తుందని పూజారి రాము తెలిపారు. కావిడ ఉత్సవానికి మండల పరిషత్ ప్రాంతాల భక్తులు అధికంగా పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారనీ ఆయన తెలిపారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు



ప్రజా భూమి, జీలుగుమిల్లి


నిండా నూరేళ్లు పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో సంసారం సాగించాలని బాలరాజు నూతన దంపతులను ఆశీర్వదించారు. జీలుగుమిల్లి మండలం జీలుగుమిల్లి గ్రామంలో గాడిచర్ల నాగరాజు కుమారుడు వివాహానికి, మరియు కామయ్యపాలెం పేరం ఈశ్వరయ్య కుమారుని వివాహ ఆహ్వానం మేరకు నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , కోన కుమార్ వివాహానికి హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కనుల పండుగ గా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వసంతోత్సవం

ప్రజా భూమి, ద్వారకాతిరుమల



శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం ఉదయం వేద పండితులు అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక అభిషేకాలు,పూర్ణాహుతి హోమాలను నిర్వహిం చారు. అనంతరం గ్రామ పురవీధులలో గ్రామ పురజనులు భక్తులపై వసంతాన్ని చల్లుతూ వసంతోత్సవాన్ని కనుల పండుగ జరిపారు. భక్తులు వసంతోత్సవములో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు ధ్వజ అవరోహణ నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు రాము కుమార్ తెలిపారు..



ప్రజాభూమి


# చిన్నింపేట జీడి పిక్కల తక్షణం తెరిపించాలి

## కార్మికులు మోకాళ్లపై దండాలతో నిరసన



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం చిన్నింపేట లో ఉన్న ఇంటర్ స్నాక్ కాష్యు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జీడిపిక్కల ఫ్యాక్టరీని తక్షణం తెరిపించాలని కార్మికులు మోకాళ్లపై కూర్చుని సోమవారం దండాలతో 24 వ రోజు నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ యాజమాన్యానికి ప్రభుత్వానికి కార్మికులు వేడుకుంటున్న ఎటువంటి స్పందన రావడంలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు .ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ను కలిసిన తరువాత ఒక ఎంక్వైరీ కమిటీ వేస్తామని చెప్పారని ఇప్పటివరకు ఎటువంటి కమిటీ రాలేదని అన్నారు .ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోతే కార్మికులు ఎక్కడకు పోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలని ఉపాధి కాపాడాలని వారన్నారు. కార్మికులు శ్రమను అమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారని దీనిని ప్రభుత్వం గుర్తించి కార్మికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో ఎ. వీరబాబు, చక్రధర్ ,గోవిందు, జయలక్ష్మి, శివాలక్ష్మి, అన్నపూర్ణ ,భాగ్యలక్ష్మి ,ఆది ,దేవి, సత్య, చంటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార విత్తన అమ్మకాలు సీజ్

## - నిబంధనలు మీరితే లైసెన్సు రద్దు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



జిల్లా వ్యవసాయ అధికారి, కాకినాడ వారి ఆదేశాల మేరకు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల షాపులను సోమవారం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. మాధవి అండ్ ఏఓ కరుణాకర్ టీమ్ ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండలంలో తనిఖీలు చేశారు. దీనిలో భాగంగా లింగంపర్తి గ్రామంలో ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల షాపులను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా కొండ తిమ్మాపురం రోడ్డులో గుల్లింకల శేషగిరి కి చెందిన 4-5/1 అను గోడౌన్ నందు లైసెన్స్ లేకుండా వరి విత్తనాలు నిల్వ ఉంచి రైతులకు విక్రయిస్తున్నట్టు గమనించి 17 బస్తాలు (25 కేజీ), విలువ రూ. 20,400/- లను 6%గా% కేసు బుక్ చేసి సీజ్ చేసినారు. ఎడిఎ పి. మాధవి మాట్లాడుతూ పురుగులు, ఎరువులు షాపుల నిర్వహణ జాగ్రత్తగా పాటించాలని, ఓ ఫార్మ్ ఇన్ క్లూషన్ లేకుండా ఎరువులు పిసి ఇన్క్లూషన్ లేకుండా పురుగుల మందులు విక్రయించరాదని, అలా చేస్తే లైసెన్స్ రద్దు చేయబడునని, ఫామ్-ఎన్ స్టాక్ రిజిష్టర్, ఫామ్-ఎమ్ బిల్లు లు రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎంఆర్పి ధర కన్నా అధిక ధరకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దు చేయబడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఐ ఎల్ ల్యాబ్ ఏఓ కరుణాకర్,మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి, వి ఆర్ ఓ లు సి.హెచ్. నాగేశ్వరరావు, వై.లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# ఐలాజ్ మహాసభను విజయవంతం చేసిన న్యాయవాదులకు కృతజ్ఞతలు

ప్రజా భూమి ప్రత్తిపాడు




అన్నవరంలో జరిగిన ఐలాజ్ మొదటి రాష్ట్ర మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరై తమ గళాన్ని వినిపించారు. 15 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పడింది .ఈ మహాసభ అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూపొందించి ఆమోదించాలని,60 సంవత్సరాలు పైబడిన న్యాయవాదులకి నెలకి 20 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, న్యాయవాదిగా నమోదు అయిన నాటి నుండి ఐదు సంవత్సరాలు వరకూ జూనియర్ న్యాయవాదులకి నెలకి 15 వేల రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని, బార్ కౌన్సిల్ వసూలు చేస్తున్న ఎన్రోల్మెంట్ ఫీజు ని తగ్గించాలని, సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ కోసం బార్ కౌన్సిల్ విధించిన షరతులను వెంటనే ఉపసంహరిస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు నివేదించాలని, మొదటి తరం న్యాయవాదులకు, దళిత, ఆదివాసి, మైనారిటీ న్యాయ వాదులకు అండగా నిలవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నేర న్యాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలని , ఈనెల 21-22 తేదీలలో కటక్ లోజరగబోతున్న ఐ లాజ్ రెండవ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూరాష్ట్ర మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేటకు చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) సోమవారం వేకువ జామున తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పండితులు వేద ఆశీర్వాదం ఇచ్చి తిరుమల వెంకటేశ్వర స్వామివారి శేష వస్త్రం కప్పి శ్రీవారి లడ్డు ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నాకు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్గా అవకాశం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఈరోజు మా శ్రీమతి కొత్త మాధురి రత్న ఆండాళ్ జన్మదినం పురస్కరించుకుని శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నామని తెలియజేశారు.



# అర్ధాంతరంగా నిలిచిపోయిన అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులు

## -పట్టించుకోని అధికారులు

ప్రజాభూమి,గొల్లప్రోలు



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా గొల్లప్రోలులో ప్రారంభం కాలేదు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి దశలోనే ప్రారంభం కావలసి ఉన్నా భవన నిర్మాణ పనులు జరగకపోవడంతో క్యాంటీన్ ప్రారంభానికి నోచుకోలేదు. అన్నా కాంటీన్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో అధికారులు ఆగ మేఘాల మీద మెయిన్ రోడ్ లో గల మెప్మా కార్యాలయం ఖాళీ చేయించి కేటాయించారు. అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు అంచనాతో ప్రతిపాదన రూపొందించగా కాంట్రాక్టర్ 7 లక్షల రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. అయితే భవన నిర్మాణం నిమిత్తం ఎస్.ఎఫ్.సి గ్రాంట్ క్రింద 5 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో కొంతమేర పనులు నిర్వహించారు.మిగిలిన పనికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కావడం లేదంటూ కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడు. దీంతో అన్నా క్యాంటీన్ నెలలు గడుస్తున్నా ప్రారంభం కాలేదు. నగర పంచాయతీలో వైసీపీ పాలకవర్గం ఉండడంతో అన్నా క్యాంటీన్ నిర్వహణకు మునిసిపల్ అధికారులు కూడా పెద్దగా దృష్టి సారించలేదని తెలుస్తోంది. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గొల్లప్రోలు మాత్రం అమలు కాకపోవడంపై కూటమి నాయకులతో పాటు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు తక్షణమే స్పందించి పేద ప్రజల శ్రేయస్సు దృశ్య అన్నా క్యాంటీన్ ను ప్రారంభించాలని కోరుతున్నారు.

**మున్సిపల్ ఏఈ వివరణ**

అన్నా కాంటీన్ భవన నిర్మాణ పనులకు ఎస్.ఎఫ్ సి గ్రాండ్ కింద కాంట్రాక్టర్కు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఏఈ ప్రభాకర్ తెలిపారు.అన్నా క్యాంటీన్ భవన నిర్మాణం పూర్తి చేయకపోవడంతో కాంట్రాక్టర్కు మూడుసార్లు నోటీసులు జారీ చేసినట్లు వివరించారు.పనులు సకాలంలో పూర్తి చేయకపోతే తగు చర్యలు తీసుకుంటామని ఏఈ ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపు :జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ.సోమవారం ఉదయం 8 గం.లకు ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్, కాకినాడ జిల్లా కలెక్టర్, కాకినాడ జిల్లా ఎస్పీల సమక్షంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును తెరిచారు. అనంతరం ఎన్నికల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించిన ఎన్నికల యంత్రాంగము చేపట్టారు.పటిష్ట మైన భద్రతతో, డ్రోన్స్ పహారాలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో కౌంటింగ్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు, సర్పవరం సీఐ బి. పెద్దిరాజులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యూ సహస్ర హాస్పిటల్ నిరుపేదలకు అపరసంజీవనిగా నిలవాలి: ప్రభుత్వ విఫ్ యనమల దివ్య

ప్రజాభూమి తుని





తుని మండలం ఎస్.అన్నవరం గ్రామానికి చెందిన చోడిశెట్టి త్రిమూర్తి స్వామి కుమారుడు చోడిశెట్టి లోవరాజు అర్థోఫెటిక్ వైద్య నిపుణులు కాగా కొడలు డాక్టర్ లోవరాజు తేజస్వీనాయుడు ప్రసూతి వైద్య నిపుణురాలు.పేదలకు లాభాపేక్షలేని వైద్యం అందుబాటులో ఉండాలన్న త్రిమూర్తి స్వామి ఆశయ స్ఫూర్తితో డాక్టర్ లోవరాజు, డాక్టర్ తేజస్వీ నాయుడు వైద్య యువ జంట త్రిమూర్తి స్వామి ఆశయ లక్ష్యంలో ముందుడు వేసారు.లాభాపేక్ష లేకుండా అందరికీ అందుబాటులో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తుని పట్టణంలో న్యూ సహస్ర ఆసుపత్రి నెలకొల్పారు స్థానిక మున్సిపల్ పార్క్ వీధిలో ఏర్పాటు చేసిన న్యూ సహస్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది.సిటీకేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన తెలుగు దేశం పార్టీ పోలిట్ సభ్యుడు యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విఫ్ యనమల దివ్య న్యూ సహస్ర హాస్పిటల్ కు ప్రారంభోత్సవం చేయగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు సీనియర్ వైద్యులు డాక్టర్ దుర్గాదాస్, డాక్టర్ అధికారి గోపాలరావు పలు విభాగాలను ప్రారంభించారు.తుని పరిసర ప్రాంతాల ప్రముఖులు డాక్టర్ లోవరాజు, డాక్టర్ తేజస్వీ నాయుడు లకు శుభాకాంక్షలు తెలిపారు

# ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ జగదీష్ కు సన్మానం చిత్రాడ శెట్టిబలిజ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన పెంకే జగదీష్ ని మర్యాద పూర్వకంగా చిత్రాడ గ్రామ శెట్టిబలిజ నాయకులు కలిసి ఘనంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెంకే జగదీష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసినందుకు గుర్తించి ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, కాకినాడ ఎంపి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, ప్రత్యేక అభినందనలు రాష్ట్ర ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాకు రాష్ట్ర శెట్టిబలిజి కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవ ఇచ్చినందుకు ఈ పదవిని గౌరవంగా అందరికీ న్యాయం చేస్తానని పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తానని జనసేన పార్టీ నాయకులకి కార్యకర్తలకి మంచి పేరు తీసుకొస్తానని అన్నారు.పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు జన సైనికులకు వీర మహిళలకు ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిల్లి శ్రీను, అనుబోయిన మధు, పిల్లి పెద్ద శ్రీనివాస్, వల్లి విజయ్ కుమార్, ఇంటి శ్రీనివాస్, కండిపిల్లి శ్రీను, దెయ్యాల శ్రీనివాస్, రాయుడు రాజు, రాయుడు శ్రీను, దెయ్యాల దుర్గాప్రసాద్, దెయ్యాల శ్రీనివాస్, తుట్ట సుబ్రమణ్యం, వల్లి దుర్గ బాబు, వల్లి నరేష్, మేడిశెట్టి వీరబాబు, కుక్కల వెంకన్న, పెంకే దుర్గబాబు, పెంకే వీరబాబు, మరియు శెట్టి బలిజ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారిని ఆదుకునే మనసుండాలి: వైసీపీ నేత ముదునూరి

ప్రజా భూమి శంఖవరం :



మనం సంపాదించిన దానిలో సమాజ సేవల్లో భాగం పంచుకున్నప్పుడే మనిషి జీవితానికి సార్ధకత. సంపాదించే వాళ్లు చాలామంది ఉన్నా, ప్రతి ఒక్కరికి పేదవారిని ఆదుకునే మనసుండాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న ముదునూరి సోమవారం ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి గ్రామానికి చెందిన కొల్లు ఏసుబాబు తనయుడు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ముదునూరి ఆ కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకుని తన వంతు ఆర్థిక సాయం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన చుక్కల రాజులు ఇటీవల స్వర్గస్తులయ్యారు. దీనితో ముదునూరి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి తన వంతు సాయం అందించి మరోసారి దాతృత్వం చాటుకున్నారు. మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులకు, పేద ప్రజలకు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదవారికి కార్పొరేట్ వైద్యం అందేదని, కూటమి ప్రభుత్వంలో పేదవాడు వైద్య ఖర్చులు భరించలేక పోతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గొనగాల అప్పలరాజు, మొల్లి వీరబాబు, అల్లి సత్తిబాబు, నీలి రాంబాబు, చంద్రాడ రాజు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలి

## - మున్సిపల్ వర్కర్స్ డిమాండ్

ప్రజా భూమి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో మున్సిపల్ కార్యాలయాల్లో పని చేస్తున్నటువంటి వారికి సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం నుంచి సిబ్బంది విధులు బహిష్కరించి, పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన శిబిరం ఏర్పాటు చేశారు. పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన్ సమ్మెకు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు బోను దేవా, 16వ వార్డు కౌన్సిలర్ పెదపాటి రాజేష్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు రాంబాబు, చెట్టుబత్తిన సురేష్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నా సర్వీసులు క్రమబద్ధీకరించటం లేదన్నారు. బకాయి వేతనాలు చెల్లించాలని, టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బందికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెంకె రాంబాబు, మురాలశెట్టి అచ్చిరాజు, కరణం శ్రీను, కోవెల శ్రీనివాస్, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పరిధిలోని ఎన్ హెచ్ 16 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు సోమవారం సాయంత్రం జగ్గంపేట సీఐ YRK శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ 16 హైవే మైంటెనెన్స్, పోలీస్ సిబ్బందితో చర్యలు చేపట్టారు...ఈ కార్యక్రమానికి పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరిరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగంపేట సిఐ శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు వారి యొక్క సిబ్బందితో జగ్గంపేట జేవియర్ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై విశాఖపట్నం నుంచి రాజమండ్రి, రాజమండ్రి నుంచి విశాఖపట్నం వైపుగా, వాహనాలతో పాటు, జేవియర్ జంక్షన్ రోడ్డున దాటే వాహనాలు యొక్క వేగం నియంత్రించేందుకు రేడియం స్టిక్కర్లతో కూడిన పెద్ద టైర్లను, జిగ్ జాగ్ , రెడ్ ఫ్లాగ్ లు రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. అదేవిధంగా రామవరం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మర్రిపాక వెళ్లే అండర్ పాస్ వంతెన కింద మార్గాన్ని డీఎస్పీ శ్రీహరి రాజు సిబ్బందితో పరిశీలించారు..

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# నేటి నుండి కాజులూరులో గ్రామ రెవెన్యూ సదస్సులు.

ప్రజాభూమి ,రామచంద్రపురం.



కాజులూరు మండలం పరిధిలో గల 20 రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 10 నుండి వచ్చే నూతన సంవత్సరం జనవరి 8 వరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కాజులూరు తహసీల్దార్ ఎల్. శివకుమార్ పేర్కొన్నారు. రీసర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన పట్టాదారులను గుర్తించి మ్యుటేషన్ చేయించడం, భూ ఆక్రమణలు, జాయింట్ ఎల్ పి ఎం సబ్ డివిజన్లో టైటిల్ డీడ్ సమస్యలపై రైతులు నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 10 వ తేది మంగళవారం శెలపాక గ్రామ పంచాయతీ వద్ద సభ నిర్వహిస్తామన్నారు. అలాగే 11న శీల ,12న పల్లెపాలెం, గ్రామపంచాయతీల వద్ద నిర్వహిస్తామని చెప్పారు. 13న కోలంక , 17న దుగ్గు దురు, 18న కుయ్యేరు, 19న కాజులూరు గ్రామంలోఈ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20న మంజేరు,21న అంద్రంగి ,24న పెనుమళ్ళ, 26న తనుమళ్ళ, 27న అయితపూడి 28న ఉప్పు మిల్లి, 30న జగన్నాథగిరి, 31న తర్లంపూడి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వచ్చే ఏడాది జనవరి 2న జనవరి ఆర్యవటం, 3న గొల్లపాలెం,4న చేదువాడ,జనవరి 7న బందనపూడి , జనవరి 8న మతుకుమిల్లి గ్రామాల్లో ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు. రైతులు ఈ సభలకు హాజరై వారి సమస్యలను తెలియజేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పోడియం మనీషా కుటుంబ సభ్యులకు జే కే సి ట్రస్ట్ ఆర్థిక సహాయం

ప్రజాభూమి, వి.ఆర్.పురం




ఎటపాక మండలం రాఘవపురం గ్రామంలో పోడియం మనీషా అనారోగ్య భారీన పడి ఇటీవలే మరణించడం జరిగింది. పోడియం మనీషా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించాలని వారిది చాలా నిరుపేద కుటుంబమని, ఈ విషయాన్ని స్థానిక ఎటపాక మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు జమాల్ ఖాన్ కు ఈ విషయాన్ని తెలియజేయగా, మానవతా దృక్పథంతో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్టు ద్వారా పొడియం మనిషా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కణితి మధు పెనుబల్లి వెంకన్న కొమరం నాగేష్ కల్లూరి రామకృష్ణ పొడియం శ్రీను పోడియం భద్రయ్య, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కావాలని రోడ్డు నిర్మాణాన్ని ఆపుతున్నారు

ప్రజాభూమి, వి.ఆర్.పురం





మండల కేంద్రం రేకపల్లి పంచాయితీ గొల్లగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి 4 లక్షల 50 వేల రూపాయలతో శాంక్షన్ అయినా సిసి రోడ్డును కొందరు కావాలని ఉద్దేశ పూర్వకంగా రోడ్డు నిర్మాణాన్ని ఆపుతున్నారని, వైఎస్ఆర్సిపి మండల యూత్ లీడర్, యాదవ సంఘం మండల ప్రెసిడెంట్ మోడెం నరేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణాన్ని ఆపటానికి ముఖ్య కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ లీడర్ మోడెం నరేష్ ఇంటి వద్ద నుండి శాంక్షన్ అయింది అని కారణం తప్ప వేరే కారణం మరొకటి లేదు, అంటే ఈ రోడ్డు మీద నడిచేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు మాత్రమే నడుస్తారా, ముఖ్యంగా ఈ రోడ్డులో అంగన్వాడి సెంటర్ ఉన్నది అంగన్వాడి సెంటర్ కు చిన్నపిల్లలు వెళ్లాలంటే మోకాళ్లోతు బురదలో వెళ్తున్నారు. రాజకీయం చేయాలంటే నాతో చేయండి అంతే తప్ప మా ఊరి అభివృద్ధి ఆపాలని చూస్తే రాబోయే స్థానిక ఎలక్షన్లో ఓటు ద్వారా చూపిస్తాం అని ఈ రోడ్డు ఆపేవాళ్ళనీ హెచ్చరించారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.

# డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సమ్మె

ప్రజాభూమి, రామచంద్రపురం.




తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు రామచంద్రపురంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ ప్రధానమైన డిమాండ్లు న్యాయపరంగా ఉన్నాయని వాటిని నెరవేర్చాలని లేని పక్షంలో సమ్మెను తీవ్రతరం చేస్తామని నాయకులు తెలియజేశారు . ప్రధాన డిమాండ్లు టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల్ ఉద్యోగులకు 29వేల200,24 వేల 500 రూపాయలు ఇవ్వాలని, అలాగే 15 సంవత్సరాల పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలని, 55 ఆది వారాలు 17 దేశ, జాతీయ, రాష్ట్ర పండగల 72 రోజులను సెలవులుగానైనా ప్రకటించాలన్నారు.లేకపోతే వేతన దినాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు 10 లక్షలు , అంగవైకల్యం పొందిన వారికి ఐదు లక్షలు ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సీనియార్టీ ప్రాతిపదికిన జీతాలు చెల్లించాలన్నారు. హెచ్ఎర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.తాము కార్మికులం కాబట్టి మాకుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్ .శ్రీనివాస్, ఎం. నాగార్జున, వి.శ్రీనివాస్, వి. ప్రసాద్. కే. విశ్వనాథం, కలిదిండి అనిల్, ఎం. వెంకట్, మరియు ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో ఎస్సై లక్ష్మీకాంతం

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం మండలంలోని సిద్ది వారి పాలెం లో గల ఆంధ్రా శబరిమలైను ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మీకాంతం సందర్శించి అయ్యప్పస్వామి దర్శించు కున్నారు. ఆలయ ధర్మకర్త కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి( భూపతి) ఆమెకు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ఆమె చే స్వామివారికి పూజలు నిర్వహించారు. ఎస్ఐ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఆంధ్రాశబరిమలై అచ్చం కేరళ శబరిమలై మాదిరిగా ఉందని, మానవునికి ఆధ్యాత్మిక చింతన అవసరమని, మనశ్శాంతి కోరుకునేవారు కుటుంబంతో సహా ఇలాంటి ప్రదేశాలను సందర్శించాలని అన్నారు. 18 కొండల్లో ఆంధ్రా శబరిమలైను నిర్మించిన శ్రీనివాసరావు గురుస్వామిని అభినందించాల్సిందే అని అన్నారు.

# హైందవ శంఖారావ సభను విజయవంతం చేయండి

## సంఘ మండల కాజులూరు కన్వీనర్ సలాది వీరబాబు.

ప్రజాభూమి ,రామచంద్రపురం




వచ్చే సంవత్సరం జనవరి 5వ తేదీన విజయవాడలో భారీ స్థాయిలో జరగనున్న హైందవ శంఖారావ సభకు హిందూవు సోదరులంతా భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కాజులూరు మండల హైందవ శంఖారావ సంఘ కన్వీనర్ సలాది వీరబాబు పిలుపునిచ్చారు.హైందవ శంఖారావ సంఘ మండలం, కాజులూరు, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో, కాజులూరులో శివాలయం రోడ్ లో ఉన్న కళ్యాణమండపం వద్ద, హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు, 8 గ్రామాల ఆధ్వర్యంలో, వచ్చే జనవరి, 5 2025, తారీఖున విజయవాడలో జరిగే హైందవ శంఖారావ మహాసభను విజయవంతం చేయాలనే సంకల్పంతో ఈ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా దూరదర్శన్ ఇంజనీర్ వి .సుబ్బారావు విచ్చేశారు, ముఖ్యఅతిథిలుగా శీలం శ్రీరామచంద్రమూర్తి, బండారు సత్యనారాయణ , విచ్చేయగా కాజులూరు సంఘ మండల హైందవ శంఖారావ కన్వీనర్ సలాది వీరబాబు అధ్యక్షత వహించారు, ముఖ్య అతిధి మాట్లాడుతూ మనమం దరం మన సంఘం మండలం నుండి అత్యధికంగా హిందు వులందరూ వెళ్లాలని తెలియజేశారు. ముఖ్యవక్త సుబ్బారావు మాట్లాడుతూ హైందవ శంఖారావసభకు వెళ్లే సూచనల గురించి, హిందూ ధర్మ విశిష్టత గురించి ఇప్పుటి వరకు మనకి పెద్దలు ఇచ్చిన ఈ హైందవ సనాతన ధర్మ వైభవాన్ని, పరిరక్షించుకోవాల్సిన అవసరం యువతపై ఉందని అన్నారు, వేలాదిగా హైందవ శంఖారావసభకు తరలి వెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామ పెద్దలు బండారు బూరయ్య మాట్లాడుతూ, ఆధ్యాత్మికంగా కాజులూరు పరిసర గ్రామాలు ఎంతో విశిష్టమైనవని ప్రతి ఒక్కరు నడుంబిగించి శంఖారావసభకు అధిక సంఖ్యలో వెళ్లాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రబారి దూడల చంద్రశేఖర్, మంజేరు ఇన్చార్జి చోడిశెట్టి శ్రీనివాస్, అయితపూడి ఇన్చార్జి అన్యం గోపి, శీల ఇన్చార్జి నాళం వి వి సత్యనారాయణ, తనమళ్ళ ఇన్చార్జి, గొర్రెల పళ్ళంరాజు, స్వరూప్ తేజ, యాళ్ళ విశ్వేశ్వరరావు, పెద్దిరెడ్డి వీరభద్రం, పుణ్యమంతుల శివాజీ యువకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సాయుధ దళాల పతాక నిధికి సహకరించాలి - ఫ్లాగ్ డే విరాళాలు విరివిగా ఇవ్వండి...

## క్యూ ఆర్ కోడ్ స్కాన్ చెయ్యండి.. పే చెయ్యండి పీజీఆర్ఎస్ వేదిక గా కలక్టరేట్ నోటీసు బోర్డ్ లో క్యూ ఆర్ కోడ్ ప్రదర్శన - జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరిం చుకుని ప్రతి ఏడాది నిర్వహించే ఫ్లాగ్ డే నిధికి ప్రతీ ఒక్కరూ తమ వంతుగా, అదే విధంగా విరాళాలు సేకరించి జమ చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి జిల్లా ప్రజలకి, ప్రభుత్వ ఉద్యో గులకు, విద్యార్థినీ విద్యార్థులకు పిలుపు ఇచ్చారు .సాయుధ దళాల పతాక దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా శనివారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన
ఫ్లాగ్ డే నిధికి విరాళ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో సాయుధ దళాల పాత్ర వెలకట్టలేనిదన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన సైనికులను స్మరించుకునేందుకు ప్రతీ ఏటా డిసెంబర్ 7వ తేదీన దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే నిర్వహించుకుంటున్నా మన్నారు. ఫ్లాగ్ డే నిధికి విరాళాలను డిజిటల్ చెల్లింపులు ద్వారా జరపాలని కోరారు. కలక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి తమవంతు విరాళాలు అందచేయాలని కోరారు.దేశ భద్రతా కోసం పనిచేస్తున్న సైనిక కుటుంబాలకు, విరాళాలు అందచేసే వ్యక్తులు సంస్థలు,జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం వారి పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. జిల్లా పరిషత్ శాఖ, కాకినాడ బ్రాంచ్ లోని ఖాతా సంఖ్య 62064060623 IFSC కోడ్ SBIN0020974 నేరుగా జమ చేయవచ్చునని జిల్లా సైనిక సంక్షేమ అధికారి కెప్టెన్ డా. సత్యప్రసాద్ తెలియ చేశారు. బ్యాంక్ అకౌంట్ కు చెందిన క్యూఆర్ కోడ్ ప్రదర్శించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కె సత్య ప్రసాద్, సూపరింటెండెంట్ జి. చిన్న వెంకటరావు, జిల్లా మాజీ సైనికుల సంక్షేమ అసోసియేషన్ ప్రతినిధులు జి. చంద్రశేఖర్, ఎమ్. నాగేశ్వర రావు,. అది శేషు, ఇజ్రాయిల్, ఏ. నాగేశ్వర రావు, బాలాజి, పలువురు ఎస్ సి సి విద్యార్ధినులు పాల్గొన్నారు.

# లయన్స్ జీవిత కాల సభ్యుల పెంపు దిశగా కృషిగా చేయాలి! బాలచంద్రన్

## మరిన్ని క్లబ్స్ స్థాపిస్తాం.డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి, రామచంద్రపురం.




అలయన్స్ సంస్థ జీవితకాల సభ్యుల పెంపు దిశగా దక్షిణ భారత దేశం లోని అందరు గవర్నర్స్ కృషి చేయాలని అలయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు అలై బాలచంద్రన్ తెలిపారు. స్థానిక ఫర్న్ రెసిడెన్సీ లో జరిగిన దక్షిణ భారత కౌన్సిల్ సమావేశానికి కౌన్సిల్ చైర్మన్ యస్. రాజేంద్రన్ హాజరు అయ్యారు. విశిష్ట అతిధిగా పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు అలై బి. తిరుపతిరాజు హాజరై మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కూడా అలయన్స్ సేవలు విస్తరించాలని మరిన్ని క్లబ్లే కాదు జిల్లాలు కూడా స్థాపించాలని సంఘ పటిష్టతకు గవర్నర్లు క్లబ్ డ్యూస్, ఇంటర్నేషనల్ డ్యూస్ చెల్లించాలని కోరారు. సమావేశంలో డా. చప్పిడి స్వాగత ఉపన్యాసం చేస్తూ సమావేశానికి హాజరైన అంతర్జాతీయ నాయకులకు, సౌత్ ఇండియా నాయకులకు కృతజ్ఞతా అభినందనలు తెలియచేస్తూ మీఅందరిలో ఒకడిగా సంస్థ అభ్యున్నతకు కృషి చేస్తానని తెలియచేసారు. సమావేశంలో 247 జిల్లా పూర్వ గవర్నర్ అలయన్స్ శిక్షణ సంస్థ చైర్మన్ అలై కల్లాజగరు గారు, సుమతి లకు 4సంవత్సరాలులో 500 జీవితసభ్యులను ఇచ్చినందుకు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమావేశంలో 50 జీవిత కాల సభ్యులను ఇచ్చిన వనం శ్రీనివాస్ రావునూ అభినందించారు. ఈ కౌన్సిల్ సమావేశానికి చైర్మన్గా వ్యవహరించిన డా. చప్పిడి వెంకటేశ్వరరావును అంతర్జాతీయ అధ్యక్షులు ఘనంగా సత్కరించారు. అలై రాజేంద్రన్ మాట్లాడుతూ 25-26 సంవత్సరానికి గాను కౌన్సిల్ చైర్మనగా అలై సర్వానన్ ను, వైస్ ఛైర్మన్ గా అలై అంజయ్య ను ప్రత్తిపాదించటం జరిగింది. సమావేశంలో పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు అలై కోడూరు రంగారావు, మొదటి ఉపాధ్యక్షులు అలై డి. బి. జి. శాస్త్రి, అంతర్జాతీయ కోశాధికారి రాజేశ్వరరావు, అంతర్జాతీయ డైరెక్టర్ మాటూరు శిరీష, శరావానన్, అంజయ్య, 106 డిస్ట్రిక్ట్ ఉపగవర్నర్ మునిరెడ్డి, పూర్వ గవర్నర్ వరలక్ష్మి, ఉప గవర్నర్ కె. వి. వి. సత్యనారాయణ, కిరణ్, కృష్ణ ప్రసాద్, సదనాని, శ్రీరాములు, గోవిందరాజులు, శివకుమార్ ం పాల్గున్నారు.

# ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ బాలింతలకు పాలు రొట్టె పంపిణీ!

## పోలిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ. జనసేన ఇన్చార్జి చంద్రశేఖర్ చేతుల మీదుగా అందుచేత.

ప్రజాభూమి ,రామచంద్రపురం.



రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో ప్రతినెల 9వ తారీఖున పోలిశెట్టి సారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు , బాలింతలకు అందజేసే పాలు ,రొట్టే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పోలిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రొట్టె పాలు సరఫరా చేయగా వీటిని రామచంద్రపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలోశెట్టి చంద్రశేఖర్ , ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంపిణీ చేశారు. అలాగే ఎంబీఏ కూటమి నాయకులు చేతుల మీద కూడా పలువరకే ఈ పాలు రొట్టె లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాస్ ,పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, జనసేన జిల్లా కార్యదర్శి సంపత్,ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ఎస్.ప్రవీణ్ , జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిపి ఏమో బక్కి రవీంద్ర, ఎన్ డి ఏ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కూటమి సభ్యులు, పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లింపు కోసం పర్మినెంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ ఆందోళన!

## కమిషనర్ నాయుడుకు వినతిపత్రం అందజేత సానుకూలంగా స్పందించిన కమిషనర్ నాయుడు

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం మున్సిపల్ పర్మినెంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ మున్సిపాలిటీ ఎదుట తమ డిమాండ్ల సాధన కోసం సోమవారం ఆందోళన చేపట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు అవుట్సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపు తోపాటు పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపుకై గత ప్రభుత్వంలో అంగీకరించిన మినిట్స్ ను తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు ఎన్కేస్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు .రామచంద్రపురం మున్సిపాలిటీలో సమస్యలను వివరిస్తూ పుష్ కార్డులు పూర్తిగా దెబ్బ తినడం వలన కొత్త పుష్ కార్డులు కేటాయించాలని, అదేవిధంగా రోజువారి హాజరు సచివాలయాలు వద్ద కాకుండా ఇన్స్పెక్టర్ సమక్షంలో తీసుకోవాలని పై విషయాలపై చర్యలు తగిన తీసుకోవాలాని కమిషనర్ నాయుడుకు తమ రిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. సమస్యలపై స్పందించి కమిషనర్ నాయుడు వెంటనే అమలు జరిగేలా చూస్తానని కార్మికులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండి సత్యనారాయణ,సెక్రటరీ గొర్రుపతి రాజు,పెద్దిరెడ్డి రాము ఏఐటీయూసీ నాయకులు, మాచర రావు,సంపర సుధా, ముత్యాల సుజాత,వద్దాది రాజు,దివిలి రవి,గూడుపు నూకరాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## కొలిమేరు రైస్ మిల్లులో పీడీఎస్ రైస్ టేకు దుంగలు పట్టివేత

ప్రజాభూమి తుని





ఇన్నాళ్ళూఏలిన వారు మనోళ్లే.ఎదిరించేవారెవరని బరితెగించిన అక్రమార్కులు గత పాలకుల హయాంలో కొలిమేరును అక్రమాలకు అడ్డాగా చేసుకున్నారు ప్రభుత్వం మారింది.ఆపాలన వాసనలు మరిచి పోనీ వ్యాపారులు నేరప్రవృత్తి వీడకుండా అక్రమ వ్యాపారాలను గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తున్నారు.అధికారులవరస దాడుల్లో ఈ అక్రమ బాగోతాలు బయటపడుతున్నాయి.తాజాగా స్థానంగా ఉన్న దుర్గా ట్రేడర్స్ కు చెందిన రైస్ మిల్లు పై మెరుపుదాడి చేయగా 69 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి.అలాగే 50వేలు విలువ చేసే 69టేగు దుంగలు బయట పడ్డాయి టేకు దుంగలను ఫారెస్ట్ అధికారులు సీజ్ చేయగా పీడీఎస్బియ్యం కేసును సివిల్ సప్లై అధికారులు నమోదు చేసారు

# త్యాగశీలి సోనియా గాంధీ
## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ త్యాగానికి మారుపేరు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. వేంపల్లి లో సోమవారం కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ 78వ పుట్టిన రోజును నిరాడంబరంగా నిర్వహించారు. అమ్మ అనాధ వృద్ధుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్డు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు 10 సంవత్సరాల కాలంలో అవకాశం వచ్చినా ప్రధాన మంత్రి పదవీ తీసుకోలేదన్నారు. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలకు నిరాడంబరత కు నిలువెత్తు నిదర్శనం సోనియమ్మ అన్నారు. ప్రపంచం లోనే అత్యంత ప్రభావ శీలురులలో ఒకరిగా అనేకసార్లు ఎంపిక చేయబడిందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక, లౌకిక, సామ్యవాద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి 21 సంవత్సరాలు జాతీయ అధ్యక్షురాలిగా వుండడం గర్వకారణమన్నారు. 6 సార్లు లోక్ సభ ఎంపీ గా,1 సారి రాజ్య సభ ఎంపీ గా ఎన్నికయ్యారన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం, విద్యా హక్కు చట్టం,సమాచార హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం సోనియా గాంధీ గారి మానస పథకాలన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, చెన్నకేశవ, ఉత్తన్న, రమణ, నాగరాజు, వెంకటేష్, మహబూబ్ బాషా, బాలం సుబ్బరాయుడు, ఆరుసేర్ల సుబ్బ రాయుడు, బద్రి, వేమయ్య, మదార్, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు
## వైయస్ భారతమ్మ జన్మదినవేడుకలు





ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో ని చర్చిలో పులివెందుల పాస్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా అనంతరం వైయస్ భారతమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగాతొండూరు మండల వైయస్సార్సీపీ నాయకులు వైస్ మదన్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప,రాష్ట్ర సివిల్ సప్లయి మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమములో పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసిన పాస్టర్స్, సిస్టర్స్ అందరికిముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి ,భారతమ్మ జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మినీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కు సహాయ సహకారాలు అందించిన వైయస్ అవినాష్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ జీసస్ బాటలో అందరు నడచి శాంతి సమాధానాలతో ప్రజలందరూ ఐకమత్యముగా కలసి మెలసి సంతో షముగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఉదయ్ కిరణ్ వైస్ ప్రెసిడెంట్, పాస్టర్ దేవరాజు సెక్రటరీ, పాస్టర్ కృపా రాజు ట్రెజరర్, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక యూ.జీ, పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ వెంకటేశ్వరరావు తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని రికార్డులను, అలాగే సిడి లను పరిశీలించి సమంత స్టేషన్ సిబ్బందికి విధుల నిర్వహణలో ఎలా ఉండాలో సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ దస్తగిరి సంబంధిత పిఎస్ సిబ్బంది. పాల్గొన్నారు

# 66 లక్షల విలువ చేసే గోవా మద్యం స్వాధీనం
## -నలుగురు వ్యక్తులు అరెస్ట్
## -600 బాక్సుల మద్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ శాఖ పోలీసులు

ప్రజాభూమి, రాప్తాడు

అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలోని గంగలకుంట రైల్వే గేట్ సమీపంలో ఒక వ్యవసాయ తోటలో అక్రమంగా నిల్వచేసిన 66 లక్షల విలువచేసే గోవా మద్యాన్ని ఎక్సైజ్ శాఖ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపిన వివరాల మేరకు రాప్తాడు సమీపంలోని ఒక వ్యవసాయ తోటలో రేకుల షెడ్డులో 600 మద్యం బాక్సులు గోవా మద్యాన్ని మెన్షన్ హౌస్ బాటిలను సీజ్ చేయడం జరిగిందన్నారు తోటలో ఉంటున్న వాచ్మెన్ తో పాటు ముగ్గురుకి అదుపులోకి తీసుకున్నామని , ఈ లిక్కర్ ఓనర్ శివారెడ్డి అలియాస్ వెంకట శివారెడ్డిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు గోవా మద్యాన్ని భారీ స్థాయిలో దంపు చేశారని రెండు రోజుల క్రితమే మాకు సమాచారం వచ్చిందని ఈ సమాచారం పై అనంతపురం నగరంలో కొందరిని అరెస్టు చేసి విచారణ చేసిమధ్యాహ్నం రాప్తాడు సమీపంలో 600 మద్యం బాక్సులు గోవా మద్యం నిలువ చేసినట్లు తెలియడంతో దాడులు చేసి మద్యాన్ని సీజ్ చేశామని వీటి విలువ 66 లక్షలు ఉంటుందని గోవాలో మాత్రం 23 లక్షల విలువ ఉంటుందని ఈ మద్యన్నీ బెల్ట్ షాపులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఇక్కడ వాచ్మెన్ గా పనిచేస్తున్న అతని విచారిస్తే మూడు రోజుల క్రితమే ఈ మద్య ఇక్కడ డబ్బు చేశారని ఈ తోట అనంతపురం కు చెందిన దండు కుమార్ అని అతనిదని వీరి దగ్గర నుండి అనంతపురం కు చెందిన నందు అనే అతను పాల వ్యాపారం చేసుకోవడానికి లీజుకు తీసుకున్నాడని ,ఇతని వద్ద నుండి వెంకట శివారెడ్డి పొట్టేళ్ల వ్యాపారం చేసుకుంటూ అక్రమ మద్యం తీసుకువచ్చి వ్యాపారం చేసుకునేవాడని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు త్వరలోనే వెంకట శివారెడ్డి అరెస్ట్ చేసి గోవా మద్యం పై మరింత విచారణ చేస్తామని తెలిపారు ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ రేవతి ,అన్నపూర్ణ, సునంద సుహాసిని ,అలీ బేగ్,సిఐలు జయరాజ్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .





# ఒంటిమిట్ట కోదండరామ స్వామి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలి
## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాన్ని రాష్ట్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం నిధులు కేటాయించాలి పర్యాటకంగా తీర్చిదిద్దాలని టిటిడి కి అనుసంధానం కాకుండా స్వతంత్రంగా ఆలయానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఉదయం ఒంటిమిట్ట మండల కేంద్రంలో సిపిఎం మండల మహాసభ షాది ఖానా హాల్ సీతారాం ఏచూరి ప్రాంగణం పేరుతో మండల కమిటీ సభ్యులు రాము అధ్యక్షతన మండల మహాసభ ప్రారంభించుకున్నారు ఈ మా సభకు జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐఎన్ సుబ్బమ్మ జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువు కు సోమశిలా బ్యాక్ వాటర్ సప్లై చేయాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ డిమాండ్ చేశారు మండలంలో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యక్రాంతమైనాయి ఆ భూములను రెవెన్యూ సదస్సులో స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు గతంలో మండల కేంద్రంలో ఇంటి స్థలాలు ఇచ్చిన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి భాగంగా కడప స్టీల్ ప్లాంట్ ను నెలకొల్పాలని డిమాండ్ చేశారు సోమశిల బ్యాక్ వాటర్ ద్వారా చెరువులకు నీళ్లు నింపి ఆయా కట్టు భూములకు నిరందించాలన్నారు లేనియెడల పెద్ద ఎత్తున రాబోయే రోజుల్లో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో వాగ్దానాల మేరకు రైతులకు పెట్టుబడి సహాయం 20 వేల రూపాయలు ఇవ్వాలన్నారు అమ్మకు వందనం క్రింద పిల్లలు 15000 ఇస్తామన్నారు తల్లుల వేయా మహిళలకు ప్రతి నెలకు 1500 అకౌంట్లో జమ చేస్తామన్నారు అదేవిధంగా అదేవిధంగా ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పించాలని కోరారు ప్రజలపై కరెంటు చార్జీలు భారాలు వేయకూడదని అన్నారు కూటమి ప్రభుత్వం కూడా బాదుడే బాదుడో చేపట్టుందన్నారు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నరసయ్య మండల కమిటీ రాము పార్వతమ్మ వెంకటేష్ సిద్ధవటం మండల కార్యదర్శి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు
## వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్


ప్రజాభూమి, పులివెందుల



కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె జన్మదిన కేకులు కట్ చేసి వృద్ధులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం సోనియా గాంధీ అన్నారు. సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి 21 సంవత్సరాలు జాతీయ అధ్యక్షురాలుగా ఉండడం ఎంతో గొప్ప విశేషం అన్నారు. సోనియా గాంధీ ఆరుసార్లు లోకసభ ఎంపీగా, ఒకసారి రాజ్యసభ ఎంపీగా ఎన్నిక కావడం జరిగిందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత చట్టం, సమాచార హక్కు చట్టం, సోనియాగాంధీ ప్రవేశపెట్టినవే అన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ కు కాంగ్రెస్ పార్టీతోనే మేలు జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, రాజారెడ్డి, సాయికుమార్, అశోక్, సురేష్, వినోద్, గౌస్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సింగిల్ విండో ఈశ్వరయ్య లగేజి బ్యాగుల వితరణ
## భారతదేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిన విభిన్న ప్రతిభావంతులే నిజమైన విజేతలు
## మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలను పుర స్కరించుకుని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన వికలాంగుల దినోత్సవ సభకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ హాజరై దివ్యాంగుల స్ఫూర్తిప్రదాతలు లూయీ బ్రెయిల్ , హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. అనంత రం ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకులు సింగిల్ విండో ఈశ్వరయ్య సమకూర్చిన లగేజి ట్రాలీ బ్యాగులను వరప్రసాద్ చేతులమీదుగా 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 క్యారెట్స్ ఒలంపిక్స్ లో అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న 117 మంది తో కూడిన సకలాంగుల భారత జట్టు క్రీడాకారులు, వివిధ క్రీడాంశాలలో పోటీపడి కేవలం ఒక రజితం, ఐదు కా%శీ%శ్య పథకాల తో సహా మొత్తం ఆరు మెడల్స్ మాత్రమే సాధిస్తే, అదే 2024లో ప్యారిస్ లో జరిగిన వికలాంగుల ప్యారా ఒలంపిక్స్ పోటీల లో కేవలం 84 మందితో కూడిన అవయవాలు లేని దివ్యాంగులైన భారత అ అద్లేట్లు, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ప్రపంచంలోని వివిధ దేశాల క్రీడాకారుల తో పోటీపడి తమ వంతుల పోరాడి 7 స్వర్ణ పతకా లు 9 రజత, 13 కాంస్య పథకాలు మొత్తం 29 ఒలంపిక్ పత కాలు సాధించి భారత దేశ కీర్తి ప్రతి ష్టలను విశ్వవ్యాప్తంగా నిలబెట్టారన్నారు.అనంత రం దివ్యా%శీ%గులకు చేయూతనిచ్చిన సింగిల్ విండో ఈశ్వరయ్య, వారి కుమారుడు శివశంకర్ కు విక లాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునా థరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం దివ్యాంగు లకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. వరప్రసాద్ ను దివ్యాంగులు దుశ్శాలువాతో సత్కరించారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
## -ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్

ప్రజాభూమి, హిందూపురంటౌన్

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పలు పాఠశాలల్లో ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా అజీజీయా పాఠశాలలో సభ్యత్వ నమోదు అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ మాట్లాడారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని, విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయపోస్టులను కేటాయించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన చోట నూతన పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు బకాయి ఉన్న అరియర్స్ బిల్లులు, ఏపీజిఎల్ఐ, పిఎఫ్ తదితర వాటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్ర మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన యాప్ ల భారాన్ని తొలగించాలని, బోధనేతర పనుల నుంచి మినహాయిం పు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి అంజన మూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ రవిశేఖర్, సీనియర్ నాయకులు శివన్న, జిల్లా ఆడిట్ కో కన్వీనర్ నారాయణస్వామి, మండల గౌరవ అధ్యక్షులు మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, సీనియర్ నాయకులు జగన్, శివన్న, ప్రభాకర్, రవీంద్ర, ఉమా మహేష్, ఆంజనేయులు, మోహన్ కుమార్, అనీష్ అహ్మద్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




# దోమల నివారణకు ఫాగింగ్



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో దోమల నియంత్రణకు ప్రతి రోజు ఫాగింగ్ కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నారు అందులో భాగంగా పురపాలక సంఘ పరిధిలోని నగరిగుట్ట వార్డు సచివాలయం లో కమిషనర్ డి. రాముడు ఆదేశాలకు మేరకు సోమవారం సాయంత్రం దోమల నివారణ చర్యలలో భాగంగా నగరిగుట్ట వార్డు సచివాలయ ఇన్చార్జ్ శానిటేషన్ సెక్రటరీ సుగుణాకర్ ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు రోగాలు ప్రబలకుండా దోమల నియంత్రించేందుకు ఫాగింగ్ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో ప్రతిరోజు చేపడుతూ వస్తున్నామని కమిషనర్ రాముడు తెలిపారు

# నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత
## - జేఈ శివ దినేష్ కుమార్

ప్రజాభూమి, వేంపల్లె

మంగళవారం పట్టణంలోనీ పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జేఈ శివ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 132 /33 కేవి వేంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. 33/11 కేవి వేంపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవి ఐటిఐ ఫీడర్ కొన్ని ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మదర్ థెరిస్సా స్కూల్, రిజిస్టర్ ఆఫీస్, పులివెందుల రోడ్డు, చర్చ్ స్ట్రీట్, గాంధీ రోడ్డు, జిమ్ కాంప్లెక్స్, రంగయ్య హాస్పిటల్ ఏరియా లోని ప్రాంతాల్లో మధ్యాహ్నం 3:00 నుండి 05:30 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

ప్రజాభూమి,వేముల

వేముల మండలం లోనిస్థానిక గొందిపల్లి గ్రామంలో మండల దీక్ష పూర్తి చేసుకుని అయ్యప్ప స్వామి భక్తులు హరిహర పుత్రుని దర్శనార్థమై ఇరుముడులు కట్టి శబరిమల యాత్రకు బయలుదేరారు. సోమవారం వేకు జామునే గొందిపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఇరుముడులు కట్టి అనంతరం శబరిమలైకు బయల్దేరి వెళ్లారు. గురుస్వాములు చేత స్వాములకు ఇరుముడులు కట్టించుకొని , గట్టిగా అయ్యప్ప భక్తులు శరణు ఘోష చెప్పుకుంటూ శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు, ఇతర గ్రామల ప్రజలు అయ్యప్ప స్వాము లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అయ్యప్ప స్వామి దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించాలని ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చంద్రశేఖర్ రెడ్డి స్వామి, గంగిరెడ్డి స్వామి, గంగాధర్ స్వామి, రామచంద్రస్వామి, అశోక్ స్వామి, ఉమాకాంత్ స్వామి, గంగాధర్ యాదవ్ స్వామి మండల పరిధిలోని స్వాములు భక్తులు, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.



# సద్భవనా సర్కిల్ లో అన్నదానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్.ఎస్.యు.ఐ. జాతీయ కార్యదర్శి, న్యాయవాది స్వర్గీయ రాజ్ సంపత్ జన్మదిన సందర్భంగా సోమవారం పట్టణంలోని సద్భావనా సర్కిల్లో అన్నదానం నిర్వహించారు. రాజ్ సంపత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ సంపత్ మిత్ర బృందం మాట్లాడుతూ, సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి విద్యార్థి సంఘం జాతీయ నాయకుడిగా, న్యాయవాదిగా ఎదిగిన రాజ్ సంపత్ ఇటీవల దారుణ హత్యకు గురికావడం చాలా బాధాకరమంటూ విచారణ వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సంపత్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వంశీకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి,ఎమ్. యస్.ఎఫ్. రవికుమార్, న్యాయవాది రకీబ్,యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహీం, మూర్తి, దాదు, కిరణ్ లోకేష్, బాషా, అబుబకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలధారుల అన్నదానానికి ఎమ్మెల్యే రూ. లక్ష వితరణ


ప్రజాభూమి, హిందూపురం టౌన్



అయ్యప్ప స్వామి మాల ధరించే భక్తుల సౌకర్యార్థం పట్టణంలోని బెంగళూరు రోడ్డు లో వెలిసిన అయ్యప్ప స్వామి ఆలయ అన్నదాన భవనంలో నిర్వహించే అన్నదానానికి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ కు ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ, అన్ని దానాల కంటే అన్నదానం శ్రేష్టమైనదని, అందులోనూ దీక్షబూని 48 రోజులపాటు కఠిన నియమాలతో ఆధ్యాత్మిక దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులకు మధ్యాహ్నం బిక్ష భోజనం అందించడం ఎమ్మెల్యే వితరణ చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు . అన్నదానం కోసం లక్ష రూపాయలు అందించిన బాలయ్య సేవలను కమిటీ ప్రతినిధులు కొనియాడారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేవినహల్లి ఆనంద్ కుమార్, కౌన్సిలర్ ఆయూబ్, నాయకులు దుర్గా నవీన్, వెంకటేశ్వర రెడ్డి, యుగంధర్, రాము, కమిటీ సభ్యులు శ్రీకాంత్, గురు స్వామి రవి ఠాగూర్, ఆటో సంజీవ, నరసింహులు, కొండయ్య, నారాయణప్ప, అర్చకులు పవన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలు పరిష్కరించండి

- రైల్వే మినిస్టర్ ఆఫ్ స్టేట్ వీరన్నసోమన్నకు అనంతపురం ఎంపీ అంబికా వినతి
- ఢిల్లీలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించిన ఎంపీ



న్యూ ఢిల్లీ/ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని రైల్వే మినిస్టర్ ఆఫ్ స్టేట్ వీరన్న సోమన్నకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి పత్రం సమర్పించారు. సోమవారం ఢిల్లీలో రైల్వే మంత్రిని ఎంపీ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా రైల్వే సమస్యలను వివరించారు. ముఖ్యంగా అనంతపురం, రాయదుర్గం, గుత్తి, హిందూపురం పట్టణా లకు సంబంధించి రైల్వే సమస్యలను తెలియజేశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**రైల్వే మంత్రికి వివరించిన సమస్యలు ఇవే..**

అనంతపురము : రాజధాని ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్ – బీదర్ ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్ –లాతూర్ ఎక్స్ప్రెస్ లను అనంతపురంలో నిలపాలి. రాయదుర్గం : టాటా నగర్ – యశ్వంత్పూర్ ఎక్స్ప్రెస్, మైసూర్ –వారణాసి ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్– జైపూర్, తిరుపతి– దోడహల్లి ఎక్స్ప్రెస్ లో రాయదుర్గం నందు నిలపాలి.గుత్తి: సంపత్ క్రాంతి ఎక్స్ప్రెస్, కంగు ఎక్స్ప్రెస్, మచిలీపట్నం ఎక్స్ప్రెస్ రాయల్ చెరువులో నిలపాలి.హిందూపూర్: వందే భారత్, రాజధాని ఎక్స్ప్రెస్ హిందూపూర్ లో నిలిపాలి.

అండర్ పాస్:గుంతకల్లు, అనంతపురం నగరాల్లో వివిధ చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలి.

ట్రైన్ల కొనసాగింపు :కొండవీడు ఎక్స్ప్రెస్ – ధర్మవరం నుంచి యశ్వంతపూర్ వరకు,

మచిలీపట్నం ఎక్స్ప్రెస్– ధర్మవరం నుంచి హిందూపూర్ వరకు,నర్సాపూర్ ఎక్స్ప్రెస్ – ధర్మవరం నుంచి అనంతపురం వరకు, హౌరా ఎక్స్ప్రెస్ – గుత్తి నుంచి గుంతకల్ వరకు కొనసాగించాలి. లిమైసూర్ టు జైపూర్ ఎక్స్ప్రెస్ వారానికి రెండు, మూడు రోజులు నడపాలని, యశ్వంత్పూర్ టు జైపూర్ వారానికి మూడు రోజులు నడపాలి.

ప్యాసింజర్ రైళ్లు : హిందూపురం టు బెంగళూరు మెమో ట్రైన్ నందు టాయిలెట్ సౌకర్యం కల్పించేలా చూడాలి. తిరుపతి టు కదిరి దేవరపల్లి రైలును తిరిగి ప్రారంభించాలి. గుంతకల్ టు చిక్ జార్జూర్ రోజూ నడపాలి.

రైల్వే ప్రయాణికుల కోసం సేవలు ఏర్పాటు :అనంతపురం, హిందూపూర్ లలో లిఫ్ట్ ఏర్పాటు చేయాలి. అవసరమైన రైల్వే స్టేషన్లో కోచ్ డిస్ప్లే బోర్డ్స్ ఏర్పాటు చేయాలి.అవసరమైన చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి. అన్ని రైల్వేస్టేషన్లో అవసరమైన చోట టాయిలెట్స్ నిర్మించడం, సక్రమంగా నిర్వహించడం చేయాలి. అన్ని రైల్వే స్టేషన్ లలోనూ ఉచిత మంచి నీరు అందుబాటులో ఉంచాలి. సిట్టింగ్ ఫెసిలిటీస్, క్యాంటీన్, లైట్లు ఏర్పాటు, ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలి. ఫస్ట్ ఎయిడ్ అందుబాటులో ఉంచాలి. ప్రయాణికుల భద్రతకు చర్యలు తీసుకోవాలి. రైల్వే విభాగంలో ఏవైనా అవసరం నిమిత్తం ఉన్న రిపేర్లు సరైన సమయంలో పూర్తి చేయాలి.ప్రజల నుంచి అందిన విజ్ఞాపనల మేరకు ఇలా అనేక రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లి , వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా రైల్వే అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోని తహసి ల్దార్ కార్యాలయం నందు సోమవారం కేంద్ర ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలకు సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూరైతులపై భాష్ప వాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని రైతులు మద్దతు ధరకు ఎం ఎస్ పి చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ రైతు సంఘాలు చేపట్టిన ధర్నాలో రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని దీనిని సిపిఐ పార్టీ ద్వారా తీవ్రంగా ఖండిస్తున్నా మని,అలాగే పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు పట్టుపడుతుంటే దానికి సమాధానం చెప్పకుండా భారతీయ జనతా పార్టీ పారిపోతోంది అనిఅన్నారు. గౌతమ్ ఆదాని అక్రమాలపై అమెరికా ఎఫ్ బి ఐ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగినది. ఆ నివేదికలో 4 రాష్ట్ర లకు ముడుపులు చెల్లించినట్లు పొందు పరచడం జరిగిందన్నారు. గౌతమ్ ఆదానికి బినామీగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తుండడంతో కూటమి ప్రభుత్వం ఆదాని లపై అలాగే ముడుపులు తీసుకున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా భయపడుతోంద న్నారు. మణిపూర్ లో అత్యాచారాలు, హత్యలు ,మానభంగాలు ఎక్కువ అవ్వడంతో శాంతిభద్రతలు క్షీణిస్తోందన్నారు. రాష్ట్రం లో కేంద్రంలో ఒకే పార్టీ ఉంటే అభివృద్ధి చెందుతుందని బిజెపిపార్టీనీ గెలిపించుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి మైనారిటీలపై మారణ హోమం జరుగుతోం దన్నారు. మణిపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని సిపిఐ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని, ఉత్తరప్రదేశ్ లో మసీదుల కింద శివాలయాలు ఉన్నాయని ప్రజల మధ్య మత ద్వేషాలు రెచ్చగొడుతున్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మందిరాలు మసీదులు యధా విధంగా ఉంచాలని చట్టం చెప్పినా బిజెపి ప్రభుత్వం మత ఘర్షణలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. కావున ఈ బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీగా ద్వారా ఈ ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం. అని పెద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులపతి,పెద్దన్న, బాలు,సురేంద్ర,బాలరంగప్ప, ఆదెన్న యాదవ్, నడిపి నారాయణ,నవీన్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లకు మోక్షం ఎప్పుడో.....!



-కంకరేసి రోడ్లను అధ్వాన్నం చేసిన ఆర్.అండ్.బి. అధికారులు

-ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలో గురునాథ టాకీస్ నుంచి... రహమత్ పూర్ సర్కిల్, ఆటోనగర్ వరకు అత్యంత రద్దీగా ఉండే రోడ్లు... దీంతో పాటు పట్టణంలోని అంతర్గత రహదారుల్లో ముఖ్యమైనది రైల్వే రోడ్డు. ఈ ప్రధాన రహదారులు గుంతల మయంగా మారిపోయాయి. ఈ రోడ్లకు మోక్షం ఎప్పుడు లభిస్తుందా అని పట్టణ వాసులు పాటు వాహనదారులు ఎదురుచూస్తున్నారు. ఆర్. అండ్.బి శాఖ అధికారులు తమ ఆధీనంలో ఉన్న రహదారుల్లో గుంతలను పూడ్చేస్తామని ముందుకు వచ్చి చిన్న గుంతను పెద్ద గుంత చేసి, దానిపై కంకర వేసి మరమ్మత్తు చేసే సమయంలో తీసిన కంకర, తారును రోడ్డు పక్కనే పడేసి వెళ్లిపోయారు. దీంతో వారి ఆధీనంలో ఉన్న రోడ్లు మరింత అధ్వాన్నంగా తయార య్యాయి. అదే విధంగా పురపాలక శాఖ ఆధీనంలో ఉన్న పట్టణ అంతర్గత రహదారుల్లో ప్రధానమైనది రైల్వే రోడ్డు. రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టి, రహదారికి ఇరువైపులా భవనాలను తొలగించి అలాగే వదిలేశారు. రోడ్డు మొత్తం గుంతల మయం కావడంతో నరకానికి నకళ్ళుగా ఈ రోడ్డు తయారయింది. నూతన రోడ్లు వేయడానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడంతో కనీసం గుంతలు పూడ్చి, వాటిపై తారువేసి మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. అయితే ఆర్. అండ్.బి శాఖ అధికారుల నిర్లక్ష్యానికి రోడ్లు మరింత అధ్వాన్నంగా పట్టణంలో దర్శనమిస్తున్నాయి. గత పది రోజుల క్రితం ఆర్.అండ్. బి.శాఖ అధికారులు బైపాస్ రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చడానికి ముందుకు వచ్చారు. ఆ సమయంలో గుంతలు ఉన్నచోట కంకర వేసి, వెంటనే తారు వేసి మరమ్మత్తులు చేపట్టాల్సిన అధికారులు, జెసిబి తీసుకొచ్చి గుంతలు ఉన్నచోట మరింత గుంతను చేసి, ఆ రోడ్డులో నుంచి తీసిన కంకర, తారును రోడ్డు పక్కనే పడేశారు. ఆ గుంతల్లో కంకర, డస్ట్ వేసి చేతులు దులుపుకున్నారు. నాలుగు రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షాలకు కంకర తో పాటు వేసిన డస్టు నీటికి కొట్టుకుపోయింది. కంకర మాత్రం మిగిలింది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. వెంటనే ఈ రహదారులను ఆర్. అండ్.బి శాఖ అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# లగోరి పోటీల్లో సత్యసాయి క్రీడాకారుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

2వ రాష్ట్ర స్థాయి లగోరి పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లా క్రీడాకారుల ప్రతిభ కనబరిచారు. కర్నూలు జిల్లా డోన్ లో జరిగిన 2వ రాష్ట్రస్థాయి లగోరి పోటీలలో సత్యసాయి క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, లగోరి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకట బాదులు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా నుండి రాజేశ్వరి, జాహ్నవి, నవ్య శ్రీ, మోక్షిత, లిఖిత, అయేషా, ప్రియాంక, నికిత, దీక్ష, హారిక, సాహిత్య, చంద్రకళ, తన్విత రెడ్డిలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను శ్రీ సత్య సాయి జిల్లా లగోరి అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బంగారు చంద్ర, కోచ్ లు శైలజ, సాయి స్వరూప్, ఇర్ఫాన్, శ్రీ సత్య సాయి జిల్లా లగోరి అసోసియేషన్ నుండి




అశ్వత్థ నారాయణ, ఆంజనేయులు, చంద్రశేఖర్ యాదవ్, సుబ్బారెడ్డి,జనార్ధన్ రెడ్డిలు అభినందించారు. క్రీడాకారుల తల్లిదండ్రులు దాతల సహాయ సహకారాలతో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు దాతలు సహకరిస్తే త్వరలో ఉత్తరాఖండ్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# అదానీ అక్రమాల పై ఆధారాలు ఉన్నా ఎందుకు విచారణ జరపడం లేదు

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

ప్రజాభూమి, రాప్తాడు:

అదానీ అక్రమాల పై ఆధారాలు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు విచారణ జరపడం లేదని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి చిరుతల మల్లికార్జున ప్రశ్నించారు. సోమవారం ఉదయం భారత కమ్యునిస్టు పార్టీ దేశ వ్యాపిత పిలుపులో భాగంగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరై మాట్లాడుతూ అదానీ గ్రూపు కంపెనీల అవినీతి, తప్పిదాలు, క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఉందని తెలిసిన ఎందుకు దర్యాప్తు జరపడం లేదని ప్రశ్నించారు. అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చ జరపాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం (పిఏఎస్పీఎ) ఉపసంహరించాలని అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగం నిర్మూలించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. జిడిపి తగ్గిపోవడంపై ఎవ్వరూ నోరు మెదపడం లేదని మండిపడ్డారు. అదానీ పై సమగ్ర విచారణ జరిపి అదానీ పై చర్యలు తీసుకోవాలని దేశాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈరోజు దేశ వ్యాప్తంగా 'డిమాండ్స్ డే' గా పాటిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందనీ తెలిపారు. అదానీ లాంటి వాళ్ళు దేశాన్ని దోచుకుని తింటుంటే కనీసం చీమ కుట్టినట్లైన లేదా అని మండిపడ్డారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్టులో ఆదానీపై అవినీతి కేసు నమోదయ్యింది కానీ ఆ కేసు నేటికీ దర్యాప్తులో ముందుకు కదలడం లేదని తెలిపారు. విద్యుత్ ఒప్పందాల కోసం దాదాపు రూ.2100 కోట్లు మన దేశంలోని 4 రాష్ట్రాలలో అదానీ లంచాలుగా ఇచ్చినట్లు ఆరోపణలున్నాయనీ అన్నారు. ఇందులో అత్యధికభాగం రూ.1750 కోట్లు మన రాష్ట్రంలోనే గత ప్రభుత్వ హయాంలో ముడుపులుగా ముట్టజెప్పినట్లు తెలుస్తోందన్నారు. ఫలితంగా 25 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీల భారం మోపబడుతుందనీ తెలిపారు. మన రాష్ట్రంలో అదానీ అవినీతి కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అదానీతో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దుచేయాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానీని తక్షణమే అరెస్టు చేయాలని, ఈఅవినీతిపర్వంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కూడా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంల్లో నియోజకవర్గం సహాయ కార్యదర్శిజి శ్రీకాంత్, రూరల్ మండలం సహాయ కార్యదర్శిజి నరేష్,సహాయ కార్యాదర్శి చలపతి, నియోజకవర్గం కార్యాదర్శి ఏ ధనుంజయ జి దుర్గాప్రసాద్ సిపిఐ నాయకులు మన్నిల వెంకటరాముడు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బుల్లె నాగేష్ రైతు సంఘం నాయకులు మౌలాలి, శ్రీనివాసులు, శేషమ్మ,రమణమ్మ, సంజీవులు, నారాయణస్వామి, వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.




# నిబంధనల మేరకే ఔషధాలు విక్రయించాలి

-డాక్టర్ చీటీ లేకుండా మందులు ఇవ్వొద్దు

- ఔషధ నియంత్ర శాఖ ఏడి రమేష్ రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వాలు నిర్దేశించిన నిబంధనల మేరకే ఔషధ దుకాణాల యజమానులు తమ కార్యకలాపాలు కొనసాగించాలని ఔషధ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని మెడికల్ షాపుల నిర్వాహకులతో ఏడి, స్థానిక డ్రగ్ ఇన్స్ పెక్టర్ హనుమన్న ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మెడికల్ షాపు నిర్వాహకులు ఔషధ నియంత్రణ శాఖ నిబంధనలకు లోబడి మెడికల్ షాపు నిర్వహణ ఉండాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఔషధ నియంత్రణ శాఖ ఈడి రమేష్ రెడ్డి షాపు నిర్వాహకులకు హెచ్చరించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ కార్యాలయంలో డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ హనుమన్న తో కలిసి ఏడి రమేష్ రెడ్డి పట్టణ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపు నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనల మేరకే మందుల విక్రయాలు చేపట్టాలన్నారు. వినియోగదారులు తీసుకున్న ప్రతి మందుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. డాక్టర్ రాసి ఇచ్చిన మందుల చీటీ లేనిదే మందులను విక్రయించరాదన్నారు. వీటితో పాటు ఔషధ నియంత్రణ శాఖ సూచించిన ప్రతి నిబంధనను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. ఎవరు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే అనుమతులను సైతం రద్దు చేసి కేసులను నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణ వ్యాప్తంగా ఉన్న వివిధ మెడికల్ షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677

# సద్భవనా సర్కిల్ లో అన్నదానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్.ఎస్.యు.ఐ. జాతీయ కార్యదర్శి, న్యాయవాది స్వర్గీయ రాజ్ సంపత్ జన్మదిన సందర్భంగా సోమవారం పట్టణంలోని సద్భావనా సర్కిల్లో అన్నదానం నిర్వహించారు. రాజ్ సంపత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ సంపత్ మిత్ర బృందం మాట్లాడుతూ, సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి విద్యార్థి సంఘం జాతీయ నాయకుడిగా, న్యాయవాదిగా ఎదిగిన రాజ్ సంపత్ ఇటీవల దారుణ హత్యకు గురికావడం చాలా బాధాకరమంటూ విచారణ వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సంపత్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వంశీకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి,ఎమ్. యస్.ఎఫ్. రవికుమార్, న్యాయవాది రకీబ్,యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహీం, మూర్తి, దాదు, కిరణ్ లోకేష్, బాషా, అబుబకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలధారుల అన్నదానానికి ఎమ్మెల్యే రూ. లక్ష వితరణ


ప్రజాభూమి, హిందూపురం టౌన్



అయ్యప్ప స్వామి మాల ధరించే భక్తుల సౌకర్యార్థం పట్టణంలోని బెంగళూరు రోడ్డు లో వెలిసిన అయ్యప్ప స్వామి ఆలయ అన్నదాన భవనంలో నిర్వహించే అన్నదానానికి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ కు ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ, అన్ని దానాల కంటే అన్నదానం శ్రేష్టమైనదని, అందులోనూ దీక్షబూని 48 రోజులపాటు కఠిన నియమాలతో ఆధ్యాత్మిక దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులకు మధ్యాహ్నం బిక్ష భోజనం అందించడం ఎమ్మెల్యే వితరణ చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు . అన్నదానం కోసం లక్ష రూపాయలు అందించిన బాలయ్య సేవలను కమిటీ ప్రతినిధులు కొనియాడారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేవినహల్లి ఆనంద్ కుమార్, కౌన్సిలర్ ఆయూబ్, నాయకులు దుర్గా నవీన్, వెంకటేశ్వర రెడ్డి, యుగంధర్, రాము, కమిటీ సభ్యులు శ్రీకాంత్, గురు స్వామి రవి ఠాగూర్, ఆటో సంజీవ, నరసింహులు, కొండయ్య, నారాయణప్ప, అర్చకులు పవన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలు పరిష్కరించండి

- రైల్వే మినిస్టర్ ఆఫ్ స్టేట్ వీరన్నసోమన్నకు అనంతపురం ఎంపీ అంబికా వినతి
- ఢిల్లీలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించిన ఎంపీ



న్యూ ఢిల్లీ/ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని రైల్వే మినిస్టర్ ఆఫ్ స్టేట్ వీరన్న సోమన్నకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి పత్రం సమర్పించారు. సోమవారం ఢిల్లీలో రైల్వే మంత్రిని ఎంపీ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా రైల్వే సమస్యలను వివరించారు. ముఖ్యంగా అనంతపురం, రాయదుర్గం, గుత్తి, హిందూపురం పట్టణా లకు సంబంధించి రైల్వే సమస్యలను తెలియజేశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**రైల్వే మంత్రికి వివరించిన సమస్యలు ఇవే..**

అనంతపురము : రాజధాని ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్ – బీదర్ ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్ –లాతూర్ ఎక్స్ప్రెస్ లను అనంతపురంలో నిలపాలి. రాయదుర్గం : టాటా నగర్ – యశ్వంత్పూర్ ఎక్స్ప్రెస్, మైసూర్ –వారణాసి ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్– జైపూర్, తిరుపతి– దోడహల్లి ఎక్స్ప్రెస్ లో రాయదుర్గం నందు నిలపాలి.గుత్తి: సంపత్ క్రాంతి ఎక్స్ప్రెస్, కంగు ఎక్స్ప్రెస్, మచిలీపట్నం ఎక్స్ప్రెస్ రాయల్ చెరువులో నిలపాలి.హిందూపూర్: వందే భారత్, రాజధాని ఎక్స్ప్రెస్ హిందూపూర్ లో నిలిపాలి.

అండర్ పాస్:గుంతకల్లు, అనంతపురం నగరాల్లో వివిధ చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలి.

ట్రైన్ల కొనసాగింపు :కొండవీడు ఎక్స్ప్రెస్ – ధర్మవరం నుంచి యశ్వంతపూర్ వరకు,
మచిలీపట్నం ఎక్స్ప్రెస్– ధర్మవరం నుంచి హిందూపూర్ వరకు,నర్సాపూర్ ఎక్స్ప్రెస్ – ధర్మవరం నుంచి అనంతపురం వరకు, హౌరా ఎక్స్ప్రెస్ – గుత్తి నుంచి గుంతకల్ వరకు కొనసాగించాలి. లిమైసూర్ టు జైపూర్ ఎక్స్ప్రెస్ వారానికి రెండు, మూడు రోజులు నడపాలని, యశ్వంత్పూర్ టు జైపూర్ వారానికి మూడు రోజులు నడపాలి.

ప్యాసింజర్ రైళ్లు : హిందూపురం టు బెంగళూరు మెమో ట్రైన్ నందు టాయిలెట్ సౌకర్యం కల్పించేలా చూడాలి. తిరుపతి టు కదిరి దేవరపల్లి రైలును తిరిగి ప్రారంభించాలి. గుంతకల్ టు చిక్ జార్జూర్ రోజూ నడపాలి.

రైల్వే ప్రయాణికుల కోసం సేవలు ఏర్పాటు :అనంతపురం, హిందూపూర్ లలో లిఫ్ట్ ఏర్పాటు చేయాలి. అవసరమైన రైల్వే స్టేషన్లో కోచ్ డిస్ప్లే బోర్డ్స్ ఏర్పాటు చేయాలి.అవసరమైన చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి. అన్ని రైల్వేస్టేషన్లో అవసరమైన చోట టాయిలెట్స్ నిర్మించడం, సక్రమంగా నిర్వహించడం చేయాలి. అన్ని రైల్వే స్టేషన్ లలోనూ ఉచిత మంచి నీరు అందుబాటులో ఉంచాలి. సిట్టింగ్ ఫెసిలిటీస్, క్యాంటీన్, లైట్లు ఏర్పాటు, ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలి. ఫస్ట్ ఎయిడ్ అందుబాటులో ఉంచాలి. ప్రయాణికుల భద్రతకు చర్యలు తీసుకోవాలి. రైల్వే విభాగంలో ఏవైనా అవసరం నిమిత్తం ఉన్న రిపేర్లు సరైన సమయంలో పూర్తి చేయాలి.ప్రజల నుంచి అందిన విజ్ఞాపనల మేరకు ఇలా అనేక రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లి , వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా రైల్వే అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని తహసి ల్దార్ కార్యాలయం నందు సోమవారం కేంద్ర ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలకు సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూరైతులపై భాష్ప వాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని రైతులు మద్దతు ధరకు ఎం ఎస్ పి చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ రైతు సంఘాలు చేపట్టిన ధర్నాలో రైతులపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని దీనిని సిపిఐ పార్టీ ద్వారా తీవ్రంగా ఖండిస్తున్నా మని,ఆలాగే పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు పట్టుపడుతుంటే దానికి సమాధానం చెప్పకుండా భారతీయ జనతా పార్టీ పారిపోతోంది అనిఅన్నారు. గౌతమ్ ఆదాని అక్రమాలపై



అమెరికా ఎఫ్ బి ఐ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగినది. ఆ నివేదికలో 4 రాష్ట్ర లకు ముడుపులు చెల్లించినట్లు పొందు పరచడం జరిగిందన్నారు. గౌతమ్ ఆదానికి బినామీగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తుండడంతో కూటమి ప్రభుత్వం ఆదాని లపై అలాగే ముడుపులు తీసుకున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా భయపడుతోంద న్నారు. మణిపూర్ లో అత్యాచారాలు, హత్యలు ,మానభంగాలు ఎక్కువ అవ్వడంతో శాంతిభద్రతలు క్షీణిస్తోందన్నారు. రాష్ట్రం లో కేంద్రంలో ఒకే పార్టీ ఉంటే అభివృద్ధి చెందుతుందని బిజెపిపార్టీనీ గెలిపించుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి మైనారిటీలపై మారణ హోమం జరుగుతోం దన్నారు. మణిపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని సిపిఐ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని, ఉత్తరప్రదేశ్ లో మసీదుల కింద శివాలయాలు ఉన్నాయని ప్రజల మధ్య మత ద్వేషాలు రెచ్చగొడుతున్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మందిరాలు మసీదులు యధా విధంగా ఉంచాలని చట్టం చెప్పినా బిజెపి ప్రభుత్వం మత ఘర్షణలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. కావున ఈ బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీగా ద్వారా ఈ ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం. అని పెద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులపతి,పెద్దన్న, బాలు,సురేంద్ర,బాలరంగప్ప, ఆదెన్న యాదవ్, నడిపి నారాయణ,నవీన్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లకు మోక్షం ఎప్పుడో.....!



-కంకరేసి రోడ్లను అధ్వాన్నం చేసిన ఆర్.అండ్.బి. అధికారులు
-ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలో గురునాథ టాకీస్ నుంచి... రహమత్ పూర్ సర్కిల్, ఆటోనగర్ వరకు అత్యంత రద్దీగా ఉండే రోడ్డు... దీంతో పాటు పట్టణంలోని అంతర్గత రహదారుల్లో ముఖ్యమైనది రైల్వే రోడ్డు. ఈ ప్రధాన రహదారులు గుంతల మయంగా మారిపోయాయి. ఈ రోడ్లకు మోక్షం ఎప్పుడు లభిస్తుందా అని పట్టణ వాసులు పాటు వాహనదారులు ఎదురుచూస్తున్నారు. ఆర్. అండ్.బి శాఖ అధికారులు తమ ఆధీనంలో ఉన్న రహదారుల్లో గుంతలను పూడ్చేస్తామని ముందుకు వచ్చి చిన్న గుంతను పెద్ద గుంత చేసి, దానిపై కంకర వేసి మరమ్మత్తు చేసే సమయంలో తీసిన కంకర, తారును రోడ్డు పక్కనే పడేసి వెళ్లిపోయారు. దీంతో వారి ఆధీనంలో ఉన్న రోడ్లు మరింత అధ్వాన్నంగా తయార య్యాయి. అదే విధంగా పురపాలక శాఖ ఆధీనంలో ఉన్న



పట్టణ అంతర్గత రహదారుల్లో ప్రధానమైనది రైల్వే రోడ్డు. రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టి, రహదారికి ఇరువైపులా భవనాలను తొలగించి అలాగే వదిలేశారు. రోడ్డు మొత్తం గుంతల మయం కావడంతో నరకానికి నకళ్ళుగా ఈ రోడ్డు తయారయింది. నూతన రోడ్లు వేయడానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడంతో కనీసం గుంతలు పూడ్చి, వాటిపై తారువేసి మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. అయితే ఆర్. అండ్.బి శాఖ అధికారుల నిర్లక్ష్యానికి రోడ్లు మరింత అధ్వాన్నంగా పట్టణంలో దర్శనమిస్తున్నాయి. గత పది రోజుల క్రితం ఆర్.అండ్. బి.శాఖ అధికారులు బైపాస్ రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చడానికి ముందుకు వచ్చారు. ఆ సమయంలో గుంతలు ఉన్నచోట కంకర వేసి, వెంటనే తారు వేసి మరమ్మత్తులు చేపట్టాల్సిన అధికారులు, జెసిబి తీసుకొచ్చి గుంతలు ఉన్నచోట మరింత గుంతను చేసి, ఆ రోడ్డులో నుంచి తీసిన కంకర, తారును రోడ్డు పక్కనే పడేశారు. ఆ గుంతల్లో కంకర, డస్ట్ వేసి చేతులు దులుపుకున్నారు. నాలుగు రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షాలకు కంకర తో పాటు వేసిన డస్టు నీటికి కొట్టుకుపోయింది. కంకర మాత్రం మిగిలింది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. వెంటనే ఈ రహదారులను ఆర్. అండ్.బి శాఖ అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# లగోరి పోటీల్లో సత్యసాయి క్రీడాకారుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

2వ రాష్ట్ర స్థాయి లగోరి పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లా క్రీడాకారుల ప్రతిభ కనబరిచారు. కర్నూలు జిల్లా డోన్ లో జరిగిన 2వ రాష్ట్రస్థాయి లగోరి పోటీలలో సత్యసాయి క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, లగోరి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకట బాదులు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా నుండి రాజేశ్వరి, జాహ్నవి, నవ్య శ్రీ, మోక్షిత, లిఖిత, అయేషా, ప్రియాంక, నికిత, దీక్ష, హారిక, సాహిత్య, చంద్రకళ, తన్విత రెడ్డిలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను శ్రీ సత్య సాయి జిల్లా లగోరి అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బంగారు చంద్ర, కోచ్ లు శైలజ, సాయి స్వరూప్, ఇర్ఫాన్, శ్రీ సత్య సాయి జిల్లా లగోరి అసోసియేషన్ నుండి




అశ్వత్థ నారాయణ, ఆంజనేయులు, చంద్రశేఖర్ యాదవ్, సుబ్బారెడ్డి,జనార్దన్ రెడ్డిలు అభినందించారు. క్రీడాకారుల తల్లిదండ్రులు దాతల సహాయ సహకారాలతో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు దాతలు సహకరిస్తే త్వరలో ఉత్తరాఖండ్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# అదానీ అక్రమాల పై ఆధారాలు ఉన్నా ఎందుకు విచారణ జరపడం లేదు

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

ప్రజాభూమి, రాప్తాడు:

అదానీ అక్రమాల పై ఆధారాలు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు విచారణ జరపడం లేదని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి చిరుతల మల్లికార్జున ప్రశ్నించారు. సోమవారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ దేశ వ్యాపిత పిలుపులో భాగంగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరై మాట్లాడుతూ అదానీ గ్రూపు కంపెనీల అవినీతి, తప్పిదాలు, క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఉందని తెలిసిన ఎందుకు దర్యాప్తు జరపడం లేదని ప్రశ్నించారు. అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చ జరపాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం (పిఎఫ్ఎస్పీఎ) ఉపసంహరించాలని అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగం నిర్మూలించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. జిడిపి తగ్గిపోవడంపై ఎవ్వరూ నోరు మెదపడం లేదని మండిపడ్డారు. అదానీ పై సమగ్ర విచారణ జరిపి అదానీ పై చర్యలు తీసుకోవాలని దేశాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈరోజు దేశ వ్యాప్తంగా 'డిమాండ్స్ డే' గా పాటిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందనీ తెలిపారు. అదానీ లాంటి వాళ్ళు దేశాన్ని దోచుకుని తింటుంటే కనీసం చీమ కుట్టినట్టైన లేదా అని మండిపడ్డారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్ట్రిక్ట్ కోర్టులో ఆదానీపై అవినీతి కేసు నమోదయ్యింది కానీ ఆ కేసు నేటికీ దర్యాప్తులో ముందుకు కదలడం లేదని తెలిపారు. విద్యుత్ ఒప్పందాల కోసం దాదాపు రూ.2100 కోట్లు మన దేశంలోని 4 రాష్ట్రాలలో అదానీ లంచాలుగా ఇచ్చినట్లు ఆరోపణలున్నాయనీ అన్నారు. ఇందులో అత్యధికభాగం రూ.1750 కోట్లు మన రాష్ట్రంలోనే గత ప్రభుత్వ హయాంలో ముడుపులుగా ముట్టజెప్పినట్లు తెలుస్తోందన్నారు. ఫలితంగా 25 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీల భారం మోపబడుతుందనీ తెలిపారు. మన రాష్ట్రంలో అదానీ అవినీతి కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అదానీతో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దుచేయాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానీని తక్షణమే అరెస్టు చేయాలని, ఈఅవినీతిపర్వంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కూడా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంల్లో నియోజకవర్గం సహాయ కార్యదర్శిజి శ్రీకాంత్, రూరల్ మండలం సహాయ కార్యదర్శిజి నరేష్,సహాయ కార్యాదర్శి చలపతి, నియోజకవర్గం కార్యాదర్శి ఏ ధనుంజయ జి దుర్గాప్రసాద్ సిపిఐ నాయకులు మన్నిల వెంకటరాముడు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బుల్లె నాగేష్ రైతు సంఘం నాయకులు మౌలాలి, శ్రీనివాసులు, శేషమ్మ,రమణమ్మ, సంజీవులు, నారాయణస్వామి, వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.




# నిబంధనల మేరకే ఔషధాలు విక్రయించాలి

-డాక్టర్ చీటీ లేకుండా మందులు ఇవ్వొద్దు
- ఔషధ నియంత్ర శాఖ ఏడి రమేష్ రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వాలు నిర్దేశించిన నిబంధనల మేరకే ఔషధ దుకాణాల యజమానులు తమ కార్యకలాపాలు కొనసాగించాలని ఔషధ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని మెడికల్ షాపుల నిర్వాహకులతో ఏడి, స్థానిక డ్రగ్ ఇన్స్ పెక్టర్ హనుమన్న ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మెడికల్ షాపు నిర్వాహకులు ఔషధ నియంత్రణ శాఖ నిబంధనలకు లోబడి మెడికల్ షాపు నిర్వహణ ఉండాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఔషధ నియంత్రణ శాఖ ఈడి రమేష్ రెడ్డి షాపు నిర్వాహకులకు హెచ్చరించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ కార్యాలయంలో డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ హనుమన్న తో కలిసి ఏడి రమేష్ రెడ్డి పట్టణ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపు నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనల మేరకే మందుల విక్రయాలు చేపట్టాలన్నారు. వినియోగదారులు తీసుకున్న ప్రతి మందుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. డాక్టర్ రాసి ఇచ్చిన మందుల చీటీ లేనిదే మందులను విక్రయించరాదన్నారు. వీటితో పాటు ఔషధ నియంత్రణ శాఖ సూచించిన ప్రతి నిబంధనను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. ఎవరు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే అనుమతులను సైతం రద్దు చేసి కేసులను నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణ వ్యాప్తంగా ఉన్న వివిధ మెడికల్ షాపుల నిర్వహకులు పాల్గొన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677